THE ANDHRA PATRIKA, MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0 లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M, 1118 సంపుటం 38. సంచిక 79 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 20-6-1951 . వెల 1 అణా.

రాజ్యాంగ శాసన సవరణచట్టం చెల్లనేరదని ఆక్షేపణ

కొలికెలేని గొలుసు



బెంగుళూరులో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ సంఘం పర్యవసానం చూచి గాంధీ తాను కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీలో చేరేవిషయమై ఒక నిర్ణయానికి రానని కిద్వాయ్‌గారు ప్రకటించారు. —శంకర్స్ వీక్లీ.

ఎస్టేటు రద్దుచట్టాలు అమలులోనికి రాకుండ ఉత్తరువులు జారీచేయమని అభ్యర్థన

సుప్రీంకోర్టులో బీహారు, ఉత్తరప్రదేశ్ జమీందారుల దరఖాస్తులు

న్యూఢిల్లీ, జూన్ 19 రాజ్యాంగచట్ట మొదటి సవరణచట్టం చెల్లనేరదని వాదిస్తూ సుప్రీంకోర్టులో ఈరోజున పది దరఖాస్తులు దాఖలుచేయడమైనది. సవరణచట్టంపై ఇండియా అధ్యక్షుడు నిన్ననే సంతకంచేసి, అమలుపరిచారు.

దరఖాస్తు దాఖలందరు ఉత్తర ప్రదేశ్, బీహారులలోని జమీందారులు వారిలోపూర్వం రాజ్యప్రతినిధి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడుగా వ్యవహరించిన సర్ జగదీశ్ ప్రసాద్ కూడా ఉన్నారు. రాజ్యాంగచట్టం సవరణ చేసే అధికారం ఇప్పటి పార్లమెంటుకు లేదనివారు తమ దరఖాస్తులలోనివేదించారు.

పార్లమెంటు చేసిన రాజ్యాంగ సవరణ చట్టం జమీందారీరద్దు చట్టాలను ముఖ్యంగా షెడ్యూల్‌లో ఉదాహరించబడిన కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలను రాజ్యాంగ చట్టరీత్యా న్యాయ విహితమైనవిగా చేస్తున్నది. వాటిలో ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్ర శాసనసభలు చేసిన చట్టాలు కూడా ఉన్నవి.

సుప్రీంకోర్టు తీర్పు చెప్పే పర్యంతం ఆయా చట్టాలు అమలులోనికి రాకుండా నిలుపుదల ఉత్తరువులు జారీ చేయవలసినదని కూడా దరఖాస్తిదారులు అభ్యర్థించారు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ న్యాయమూర్తి విలియమ్ బోస్ ఈ దరఖాస్తులపై ఈనెలాఖరున విచారణ జరుపవచ్చునని తెలుస్తున్నది.

బర్మాలో ఎన్నికలు

ధాకిన్ నూ గెలుపు

రంగూన్, జూన్ 18: స్వతంత్ర బర్మా మొదటి ఎన్నికలలో లూన్మాడా నియోజక వర్గంనుండి బర్మాప్రధాని ధాకిన్ నూ ఎక్కువ మెజారిటీతో ఈరోజున ఎన్నుకొనబడ్డారు.

బర్మాలో జూన్ 12వ తేదిని ఎన్నిక జరిగినది. ఓట్లు లెక్కించడం నేటిఉదయం ప్రారంభమైనది.

నూనె అమ్మకం సొమ్ము చెల్లించాలనే ప్రతిపాదనకు బ్రిటన్ తీవ్రప్రాతికూల్యం

తృప్తికరమైన జవాబురాకుంటే కర్మాగారాన్ని పర్షియా వశపరచుకుంటుందని హుస్సేన్ మక్కీ ప్రకటన

అబదాన్, జూన్ 18 "మార్చి 20 వ తేదీనుంచీ జరిగిన నూనె అమ్మకాల సొమ్ములో ముప్పాతికవంతు చెల్లించాలన్న తమమరతుకు రేపటికి తృప్తికరమైన సమాధానం రాకపోతే, పర్షియా ప్రభుత్వం ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ కర్మాగారాలను స్వాధీనం చేసుకుంటుంది." అని పర్షియా ప్రధానికి కుడిభుజమూ, ప్రభుత్వవర్గాల్లో ప్రముఖుడూ అయిన హుసేన్ మక్కీ నేడిక్కడ విలేఖరులతో హెచ్చరించారు.

కర్మాగారాన్ని వశపరచు కొనటంలో మొదటి ఘట్టం కర్మాగారం పనిని నిలిపివేయవలసినదని కర్మాగార ప్రధానాధికారియు. బి. రాస్‌కి ఆదేశించటమని ఆయన సూచించారు.

నూనెగని ప్రాంతపు కంపెనీ మానేజర్ టెహరాన్‌లో బ్రిటిష్ రాయబారితో అత్యావసర సంప్రదింపులను ముగించుకుని నేడిక్కడికి తిరిగివచ్చారు.

బ్రిటిష్ ప్రభుత్వ పరిశీలన

లండన్, జూన్ 18: ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ప్రతినిధులు పర్షియా ప్రభుత్వ పరతులకు అందజేసే జవాబును బ్రిటిష్ మంత్రివర్గం నేడు పరిశీలించినది.

నూనె అమ్మకపు సొమ్ములో ఖర్చులు పోను ముప్పాతిక భాగాన్ని చెల్లించవలెనన్న పరతు, అదే మాదిరిగా ఉంటే, తమకు సమ్మతం కాదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయోద్యోగి నేటి ఉదయమే చెల్లడించారు. పర్షియా ప్రభుత్వపు కోరిక విస్పష్టంగా నేడేనీ, అయితే ఖర్చులు పోను మిగిలిన సొమ్ములోంతా తమకు చాల్సిస్తే, కంపెనీ పరిహారం నిమిత్తం వాటాలుగా వంతును ప్రత్యేకిస్తానని పర్షియా ప్రభుత్వం చెప్పినట్లు తాము భావిస్తున్నామనీ ఆయన అన్నారు. ఈ విషయమై బ్రిటన్‌అభిప్రాయం ఇంకా అధికారరీత్యా పర్షియాకు తెలియజేయ బడలేదని ఆయన చెల్లడించారు.

బ్రిటిషు రాయబారి షెపర్డు నిన్నరాత్రి పర్షియా ప్రధానిని జబ్బుతో ఉన్నప్పటికీ కలుసుకుని, తమ విదేశాంగమంత్రి దగ్గరనుంచి ఒక సద్భావ సందేశాన్ని అందజేసినట్లు నేడిక్కడ ధృవపడినది. ఈ సందేశంలో బ్రిటిష్ జవాబు ఎట్లాఉండేదీ దృఢంగా నే సూచించబడినదనీ, అయితే సంప్రదింపులతో సమస్యను సమాధానపూర్వకంగా పరిష్కరించు కొనటానికి తాము ఇంకా ప్రయత్నిస్తూనే ఉండగలమని చెప్పబడినదనీయిక్కడి అధికారవర్గాలు సూచిస్తున్నారు.

పర్షియన్లు తమ మరతులే సెగ్గాలని హఠం చెయ్యకుండా, ఎదటిపక్షపు రాజీ ప్రతిపాదనలను శ్రద్ధగా పరిశీలించ వలసినదని అమెరికన్ రాయబారి గ్రేడీ సూచించవచ్చునని టెహరాన్‌నుంచి వచ్చిన వార్తవలకటి తెలుపుతున్నది.

ఆంగ్లో-పర్షియన్ విమాన ఒప్పందానికి ఆటంకం

టెహరాన్, జూన్ 18 నేడిక్కడ సంతకాలు జరగవలసిన ఆంగ్లో-పర్షియన్ విమానఒప్పందం చివరిక్షణంలో సంతకాలు కాకుండా నిలిచిపోయినది.

ఇండోనీసియా సైన్యోద్యోగులకు ఇండియాలో శిక్షణ

న్యూఢిల్లీ, జూన్ 18. ఇండియాలోని సైనిక శిక్షణాలయాలలో శిక్షణ పొందే నిమిత్తం ఇండోనీసియా పాయుధబలాలకు చెందిన అయిదుగురు అధికారులు త్వరలో ఇక్కడికి రానున్నారు.

ఇండోనీసియా సైన్యోద్యోగులకు ఇండియాలో శిక్షణకల్పించే విషయమై ఈ ఉభయ దేశాలమధ్య ఇటీవల ఒక ఒడంబడిక జరిగినది.

యుద్ధానికి ఉపయోగపడే సరుకులను వేటనీ చైనాకు ఎగుమతి చేయడంలేదు

సమితి అభ్యర్థనకు భారతదేశం సమాధానం

సమితికేంద్రకార్యాలయం, జూన్ 18: "యుద్ధానికి పనికివచ్చే సరకులను చైనా ఇండియానుండి సంపాదించే అవకాశంలేదు. అట్టి సరకులు ఇండియాకి అవసరం" అని ఇండియా ఈరోజున ఐక్యరాజ్య సమితికి తెలియపరిచినది.

మే నెలలో సమితి చేసిన అభ్యర్థనకు సమాధానంగా ఇండియా ఇంకా ఇలా తెలియపరిచినది :- "ఈ విషయమై సమితిలో జరిగిన చర్చల సందర్భంలో భారత ప్రతినిధి వివరించిన కారణాలరీత్యా మే 18 వ తేదీ తీర్మానంపై ఓటింగులో ఇండియా పాల్గొనలేదు.

"సమితి నిషేధించిన సరకులలోకాక ఇతర సరకులలో మాత్రమే చైనా, ఇండియాల మధ్య వాణిజ్యం జరుగుతున్న కారణంచేత ఆ తీర్మానం ఇండియాకు వర్తించదు.

పైగా సమితి నిషేధించిన సరకులకు ఇండియాలోనే కొరత ఉన్నది. ఆయా సరకుల దిగుమతి, ఎగుమతులపై కఠినమైన నిర్బంధాలు ఉన్నవి. విదేశాలనుండి దిగుమతిచేసే సందర్భాలలో ఆ సరకులను తిరిగి దేశంనుండి ఎగుమతి చేయకూడదనే నిషేధంకూడా అమలులో ఉన్నది.

ఇక కంట్రోలు లేకుండాఉన్న యంత్రాలవంటి సరకులను చైనాకు ఎగుమతి చేయడంలేదు. అట్టి సరకులను ఎగుమతి చేయమని చైనా కోరలేదు కూడా.

"సమితి నిషేధించిన సరకులకు ఇండియాలోనే కొరత ఉన్న కారణంగా వాటిని ఇతర దేశాలకు ఎగుమతిచేసే అవకాశాలు లేవు."

రాష్ట్రాలలో వస్త్ర సమస్య

ప్రతినిధులతో టెక్స్‌టయిల్ కమిషనర్ సమాలోచనలు

బొంబాయి, జూన్ 18. వస్త్రం విషయమై ఆయా రాష్ట్రాల అవసరాలను గూర్చి టెక్స్‌టయిలు కమిషనర్ శ్రీ స్వామినాథన్ నేడు వివిధ రాష్ట్రాల ప్రతినిధులతోను సమాలోచనలు జరిపారు.

వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సందర్భంలో చేసిన సూచనలను పురస్కరించుకొని, మిల్లుల ఉత్పత్తి కార్యక్రమంలో కొంత మార్పును తీసుకురావలసి వున్నదిగా కమిషనర్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్తానులో ఇండియా ద్రవ్యం చలామణీ

కరాచి, జూన్ 18 ఇండియాలో చలామణీలో వుండే బ్యాంకు నోట్లుగాని బాణాలుగాని, కరెన్సీ నోట్లుగా పాకిస్తానులో చెల్లనేరవని పాకిస్తాన్ ప్రభుత్వం నేడుప్రకటించింది.

దక్షిణయూరపు రక్షణదళాల సేనానిగా అమెరికన్ అడ్మిరల్ నియామకం

మిత్రరాజ్యాల సర్వసేనాని ఐసెన్‌హోవర్ ప్రకటన

పారిస్, జూన్ 18: యూరప్‌లోని మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ డ్వైట్ ఐసెన్‌హోవర్ ఈవేళ అడ్మిరల్ రాబర్ట్ బి. కార్నీ అనే అమెరికన్ నౌకాదళ సేనానిని దక్షిణ యూరప్‌లోని మిత్రరాజ్య సైన్యాలకు సర్వసేనానిగా నియమించాడు. ఇటాలియన్ సైన్యానికి చెందిన జనరల్ మారి జి యోడి. కాస్టిగ్లియోనిని అడ్మిరల్ కార్నీకింద సేనానిగా నియమించటం అయింది.

అమెరికా విమానబళాలలో పనిచేస్తున్న మేజరు జనరల్ స్లాటర్ దక్షిణ యూరప్‌లోని మిత్రరాజ్య విమానదళాలకు సేనానిగా నియమించబడ్డాడు. అడ్మిరల్ కార్నీ ఇటలీలో మిత్రరాజ్య నౌకాదళాలకు కూడా సేనానిగా వ్యవహరిస్తాడనీ అమెరికా 6 వ నౌకాదళం మొదలైన నౌకాదళాలు కొన్ని ఆయన చేతికింద వుంటాయనీ, జనరల్ ఐసెన్‌హోవర్ ప్రకటించాడు. అడ్మిరల్ కార్నీ తన కార్యాలయాన్ని ఇటలీలో ఏర్పాటు చేసుకుంటాడు. మధ్యధరాప్రాంతరక్షణకు సమీపిగా ఉత్తరోత్తరా ఏమి ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ ఈ నియామకాలు వాటికి ఏవిధంగాను అడ్డురావనీ, ఫ్రాన్సు, ఇటలీ, బ్రిటన్లకు మధ్యధరాప్రాంతంలో అనూచానంగావున్న బాధ్యతలను, ఆశయాలను దృష్టిలో వుంచుకొనే ఈ నియామకాలు చేయటం అయిందనీ ఐసెన్‌హోవర్ తన ప్రకటనలో స్పష్టపరిచాడు. అడ్మిరల్ కార్నీకి గ్రీస్, టర్కీ, యుగోస్లావియా స్పెయిన్, మాల్టా జిబ్రాల్టర్, ఉత్తర ఆఫ్రికా, పోర్చుగల్ ప్రాంతాలమీద అధికారం వుండెదనీ, అదేగాక ఇందులో గ్రీసు, టర్కీ, యుగోస్లావియా, స్పెయిన్‌లు ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికలో యింకా సభ్యులుకూడ కాలేదనీ, జనరల్ ఐసెన్‌హోవర్ ప్రతినిధి వివరించాడు. యూరప్‌ను కేవలం అంగబలంతో రక్షించటం ఐసెన్‌హోవర్ అభిప్రాయంకాదనీ, వీలైనన్ని విమానదళాలను ఇందుకోసం వినియోగించాలని ఆయన చూస్తున్నాడనీ, ప్రతినిధ చెల్లడించాడు.

దక్షిణ ఆఫ్రికాకు, ఉత్తర ఆఫ్రికాకు మధ్యవున్న రాకపోక మార్గాలను రక్షించే బాధ్యత ఫ్రాన్సు వహిస్తుంది. ఈ కొత్త ఏర్పాట్లనుబట్టి మధ్యధరా ప్రాంతంలోవున్న బ్రిటిష్ నౌకాదళం అడ్మిరల్ కార్నీచేతి క్రిందికి వెళ్ళినట్లు భావించ కూడదనీ, మధ్యధరా ప్రాంత నాయకత్వ సమస్య యింకా తేలలేదనీ, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి ఒకడు వివరించాడు. దక్షిణ యూరప్ సర్వ సేనానిగా అడ్మిరల్ కార్నీకి బ్రిటన్‌నుంచి ఏ మైనా నౌకాబలం కావలసి వుంటే అది తాము తప్పక సమకూర్చుతాము; కాని దానికి మధ్యధరాప్రాంత నాయకత్వ సమస్యకూ సంబంధంలేదు" అని అయన వివరించాడు.

ఉత్తర అట్లాంటిక్ సర్వసేనాని నియామకం విషయంగురించి మాట్లాడుతూ ఈ పదవికి అమెరికన్‌ను ఎవరినైనా నియమించవచ్చునని మేము అంగీకరించాము. ఆ పదవికి ఆమెరికన్లే యిక ఎవరోఒకర్ని నియమించుకుంటారు అని అతడు అన్నాడు. జిబ్రాల్టర్ నామకః కార్నీప్రాంతంలోనే వచ్చినా, దానిని మాల్టాకూ రక్షించేభాధ్యత బ్రిటనే వహిస్తుందనీ, కాకపోతే అడ్మిరల్ కార్నీకి ఈ రెండు స్థావరాల్లోను కొన్ని ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయనీ ఆ ప్రతినిధి అన్నాడు.

మధ్యప్రాచ్య, మధ్యధరాప్రాంతాల రక్షణకు చేయవలసిన ఏర్పాట్లు యింకా సమగ్రంగా నిర్ణయించబడలేదనీ, ఈ విషయాలను వాషింగ్టన్‌లో అట్లాంటిక్ పాక్టు స్థాయీ సంఘం చర్చిస్తుందనికూడా అతను చెప్పాడు.

ఆగ్నేయాసియా పైకమ్యూనిస్టు ఆధిపత్యం ఏర్పడే అవకాశం

సయాంలోని అమెరికన్ రాయబారి హెచ్చరిక

న్యూయార్కు, జూన్ 18: "ఆగ్నేయాసియా రాజ్యాలలో ఎప్పటికైనా కమ్యూనిస్టులే ఆధిపత్యం వహించగలరు. ఇది త్వరలోనే జరుగవచ్చునని నా అభిప్రాయం" అని సయామ్‌లోని అమెరికన్ రాయబారి ఎడ్విన్ ఎఫ్. స్టాంటన్ నేడు ఇక్కడ ప్రకటించారు.

అయిదు సంవత్సరాలు బాంకాక్‌లో గడిపిన తరువాత సెలవుమీద ఆయన ఈ రోజున ఇక్కడికి వచ్చారు.

కమ్యూనిస్టులు ఎంతకాలంలోగా ఆధిపత్యం వహించగలరో చెప్పమని అభ్యర్థించగా స్టాంటన్ ఇలా సూచించారు.- "అది బహుశః ఈ ఏడాదిలోనే జరుగవచ్చునని నేను తలుస్తున్నాను.

"కొరియాలో కలిగిన అపజయాల ఫలితంగా చైనా కమ్యూనిస్టుల ప్రతిష్ఠకు దెబ్బ తగిలినది. అందువల్ల తమ ప్రతిష్ఠ కాపాడుకొనుటకై వారు ఆగ్నేయాసియాలో చర్యలు జరుపగలరు అయితే అంగుళగానూ కమ్యూనిస్టుచైనా తన పాయుధబలాలను ఉపయోగిస్తుందో ఉపయోగించదోమాత్రం నేను చెప్పలేను.

"టిన్, రబ్బరు, నూనె, ఆహారధాన్యాలు విశేషంగా ఉత్పత్తిఅయ్యే బర్మా, మలయా, ఇండోనీసియా దేశాలను కమ్యూనిస్టులు వశపరచు కొనవచ్చు."

జనరల్ మెకార్థర్ బర్తిఫ్‌పై విచారణ వచ్చేవారం మధ్యలో సమాప్తం కావచ్చు

వాషింగ్టన్, జూన్ 18: జనరల్ మెకార్థర్ బర్తిఫ్‌పై విచారణ జరుపుతున్న సెనేట్ సంఘాలు మరి నలుగురు సాక్షుల వాఙ్మూలాలు మాత్రమే తీసుకుని, సాధ్యమైనంత త్వరితంగా విచారణ ముగించడానికి ఈ రోజున ఏకగ్రీవంగా నిశ్చయించినవి.

ఈ వారంలో కాని, వచ్చేవారం మధ్యలో కాని విచారణ సమాప్తం కావచ్చునని ఆ సంఘాల అధ్యక్షుడు సెనేటర్ రిచర్డ్ రసెల్ నేడు ప్రకటించారు.

ఈ క్రింద సూచించిన నలుగురి వాఙ్మూలాలు మాత్రమే ఇకముందు తీసుకొనడం జరుగుతుంది :—చైనాలోని మాజీరాయబారి పాట్రిక్ జె. హర్లే. దూరప్రాచ్యంలోని అమెరికన్ విమానబలాల మాజీ అధిపతి మేజర్ జనరల్ ఎమ్మెట్ ఓడాన్నెల్. కొరియాలోని అమెరికన్ ఏడవ డివిజన్ మాజీ అధిపతి మేజర్ జనరల్ డేవిడ్ సి. బార్, దూరప్రాచ్యంలోని అమెరికన్ నౌకాబలాల మాజీ అధిపతి వైస్ అడ్మిరల్ అర్థర్ డాడ్జర్.

కొరియాలో సమితి సేనల విజయాలు యుద్ధవిరమణకు దారి తీయవచ్చు

కాథ్యదర్శి ట్రిగ్వీలీ ఆశాభావం

పారిస్, జూన్ 18: ఈవేళ యిక్కడ ప్రారంభమైన ఐక్యరాజ్య సమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ వార్షిక సమావేశానికి యూనెస్కోలకు దేశాలకు చెందిన విద్యావేత్తలు, సాంస్కృతిక నిపుణులు హాజరైనారు.

అమెరికా విదేశాంగశాఖ సహాయ మంత్రిన్నీ సుప్రసిద్ధ ఫిలింనటిమిర్నాలాయ్ భక్తాయిన హంఫ్రీబోగార్ట్ హెచ్. హాంటెంటు సమావేశానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు. ఈ సమావేశానికి వచ్చిన అమెరికా ప్రతినిధి వర్గానికి హాంటెంటే నాయకుడు. సాంస్కృతికసంస్థ తో వార్షిక సమావేశం 8 వారాలపాటు జరుగుతుంది. నేటి ప్రారంభ సమావేశంలో ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ ఉపన్యసిస్తూ, కొరియాలో ఐక్యరాజ్య సైన్యాలు సాధించిన మహత్తర విజయం ఫలితంగా అక్కడ అనతి కాలంలోనే యుద్ధ విరమణ సాధ్యం కాగలదని ఆశిస్తున్నామన్నారు.

"ఐక్యరాజ్య సైన్యాలు వీరోచితంగా సాగిస్తున్న ఈ పోరాటంవల్ల, ఒక్క కొరియాలోనేగాక ప్రపంచమంతటా కూడా శాంతి భద్రతలు మునపటికంటే సుస్థిరమైనాయి. ఐక్యరాజ్యసమితి పతాకక్రింద పోరాడుతూ ప్రాణాలు విడుస్తూన్న ఈ సైనికులు ఒక పవిత్రమైన లక్ష్యంకోసం ఆత్మబలిదానం చేస్తున్నారు. ప్రపంచంలో ఇదివరకెప్పుడూ ఎక్కడా ఇంతటి పవిత్రమైన ఆశయంకోసం ఎవరూ పోరాడి వుండలేదు. కోటానుకోట్ల ప్రజల ప్రాణాలు తృతీయ ప్రపంచ సంగ్రామానికి ఆహుతి కాకుండా నివారించటంకోసం ఈ సైనికులు తమ ప్రాణాలను వేలసంఖ్యలో బలి పెడుతున్నారు.

ఐక్యరాజ్య సైన్యాలు దురాక్రమణ దారును తిరుగగొట్టి ఒక మహత్తరవిజయాన్ని సాధించాయి; ఈ విజయం త్వరలోనే యుద్ధవిరమణకు దారి తీయగలదనీ, ఇంతటితో ఈ రక్తపాతం పరిసమాప్తం కాగలదనీ ఆశిస్తున్నాను. ప్రపంచంలోని శాంతికాముకులందరికీ కొరియాయుద్ధం ప్రారంభమైనరోజు అవగా జూన్ 25 వ తేదీ చిరస్మరణీయమైన దినం ఈ యుద్ధంలో మరణించిన సైనికులను మనమంతా కృతజ్ఞతా పూర్వకంగా సంస్మరించుకోవలసిన వార్షికదినం అది. అని ట్రిగ్వీలీ అన్నాడు. సమావేశానికి 8 దేశాల విద్యాశాఖా మంత్రులుకూడా హాజరైనారు.

1952 లో సాంస్కృతిక సంస్థ నిర్వర్తించవలసిన కార్యక్రమానికి సంబంధించిన మొత్తం నూట పలభయ్యేడు జాతీతీర్మానాలు సమావేశంలో ప్రతిపాదించబడతాయి.

వచ్చే సంవత్సరం అన్ని పథకాల్లోకీ ప్రాథమిక విద్యావ్యాప్తి కోసం చేసిన పథకం కింద ఎక్కువ డబ్బు వెచ్చించబడుతుంది. మెక్సికోలో పాట్టాకు వారిలో స్థాపించిన విద్యా కేంద్రంవంటి కేంద్రాలను దూరప్రాచ్యంలోను ఇండియాలోను, ఆఫ్రికాలోను కూడ స్థాపించాలని ఈపథకం వుద్దేశం. ఇదిగాక, సామాన్య ప్రజల జీవన పరిస్థితులను అభివృద్ధిచేయడానికీ, మానవ హక్కుల ప్రణాళికను నిమ్నస్థాయి అమలుజరిపించడానికీ, విద్యా విజ్ఞాన సాంస్కృతుల ద్వారా ప్రపంచ శాంతి సామరస్యాలను పెంపొందించడానికికూడా సాంస్కృతిక సంస్థ డైరెక్టరు జనరల్ డా॥ టోర్స్ చోడెట్ అనేక పథకాలు తయారుచేశాడు. ఆ ఈపథకాలక్రింద అయితే నేమి సంస్థనిర్వహణ వ్యయంక్రింద అయితేనేమి వచ్చే సంవత్సరం మొత్తం 9,984,502 డాలర్లు ఖర్చు నిమిత్తం మంజూరుచేయవలసిందని డా॥ చోడెట్ బడ్జెట్‌లో ప్రతిపాదిస్తాడు.

ట్రిగ్వీలీ సంప్రతింపులు

ఐక్యరాజ్యసమితి, జూన్ 18. ఐక్యరాజ్య సమితిలోని ఆయా ముఖ్యదేశాల ప్రతినిధులకు, ట్రిగ్వీలీ కొరియా గురించి తన అభిప్రాయాలను వెల్లడించి వాటి అవుగానులు విషయమై వారితో ఇష్టాగోష్ఠి సంప్రతింపులు జరిపినట్లు ఈవేళ రూఢిగా తెలియవచ్చింది. ట్రిగ్వీలీచేసిన సూచనలను గురించి ఆయా దేశాల ప్రతినిధులు ప్రస్తుతం పరిశీలన చేస్తున్నారు.

ట్రిగ్వీలీ సూచనలిని : ఒకటి, క్రితం డిసెంబరునుంచి సమావేశం అవుతున్న జనరల్ అసెంబ్లీని ఇంతటితో అధికారరీత్యా వాయిదా వెయ్యటం. కొరియా విషయం చర్చించడానికి కమ్యూనిస్టులకు జనరల్ అసెంబ్లీకంటే భద్రతామండలే ఎక్కువ అనువైనదిగా అనే వుద్దేశ్యంతో అయన ఈ సూచన చేశాడు; ఎందుచేతనంటే, కమ్యూనిస్టు చైనాను దురాక్రమణదారుగా గర్హిస్తూ జనరల్ అసెంబ్లీ లోగడ తీర్మానం చేసివుంది; కాని భద్రతామండలి మాత్రం అటువంటి తీర్మానం ఏదీ ఇంతవరకు చెయ్యలేదు. ఇక, ఆయన చేసిన రెండోసూచన ఏమిటంటే, ఉత్తర కొరియన్లకు వారి మద్దతుదార్లకు యుద్ధం విరమించవలసిందిగా విజ్ఞాపిస్తూ ఐక్యరాజ్యసమితి మరోపారి ప్రకటన చెయ్యాలి మూడు, ఈ కొత్త యుద్ధవిరమణ ప్రతిపాదనను కూడా వారు పాటించని పక్షంలో ఐక్యరాజ్య సైన్యాలు కొరియాకు యింకా అదనంగా సైన్యాలుపంపి యుద్ధం ఆటా ఇటా తాంతం తేల్చివేయాలి.

కులనిష్పత్తి ఉత్తరువు స్థానే రాష్ట్రప్రభుత్వ కొత్త ఏర్పాటు

వృత్తి కళాశాలలకు విద్యార్థుల సెలెక్షన్ విధానం: వివరిస్తూ అధికార ప్రకటన

మదరాసు, జూన్ 19. మదరాసు మంత్రివర్గము నిన్న సమావేశమై మెడికల్, ఇంజినీరింగ్, వ్యవసాయ, పశువైద్య కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశమునకు కమ్యూనల్ జి ఓ. స్థానే కొత్తనియమములను చేశారు. కొత్త ఏర్పాటు ననుసరించి మొత్తము స్థానములలో షెడ్యూలు జాతులు, షెడ్యూలు తరగతులకు కలిపి 15% స్థానములు, సాంఘికముగా విద్యావిషయకముగా వెనుకబడినవారికి 25% స్థానములు ప్రత్యేకించబడ్డాయి. ఇదేగాక మెడికల్ కాలేజీలలో 20% సీట్లు ఆడవాళ్లకు ప్రత్యేకించారు.

ఇంతవరకు కమ్యూనల్ జి. ఓ ననుసరించి ప్రతి 14 స్థానములలో బ్రాహ్మణులకు 6 బ్రాహ్మణేతరులకు 6 వెనుకబడిన హిందువులకు 2, ముస్లిములకు ఒకటి, హరిజనులకు 2, క్రైస్తవులకు 1 స్థానము పంచేవారు.

"ఇంతవరకు జరుగుచున్నది స్థానముల పంపిణీ ఇప్పుడో సహాయము అవసరమైన వారికి అవకాశము ఇచ్చుటకు కొన్ని స్థానముల రిజర్వేషన్ చేయుట జరిగిందని" పూర్వపు పద్ధతికి, కొత్త ఏర్పాటుకు గల తేడా ఏమిటని అడుగగా పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలం చెప్పారు. సర్వేసులు గురించి ఇంకా ఆలోచించలేదని వానికి కూడ ఏర్పాటు ఇదే విధముగా వుండవచ్చునీ త్వరలో ఆ విషయమై కూడా నిర్ణయించెదమని శ్రీ భక్తవత్సలం ఇలా అన్నారు. గ్రామాభివృద్ధి మంత్రి నేడు సెలవరి పత్రికా విలేఖరుల సమావేశములో ఈ అభిప్రాయముపే ధృవపర్చారు.

ప్రభుత్వ ప్రకటన

మెడికల్, ఇంజినీరింగ్ వ్యవసాయ, పశువైద్య కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశమునకు ప్రభుత్వం కొత్తగ ఈ క్రింది నియమములను చేసింది.

(1) మొత్తము స్థానములలో షెడ్యూలు జాతులు, షెడ్యూలు తరగతులకు 15% స్థానములు రిజర్వు చేయుదురు.

(2) సాంఘికముగా విద్యా విషయకముగా వెనుకబడిన జాతి పౌరులకు మొత్తము స్థానములలో 25% రిజర్వు చేయుదురు. విద్యా సౌకర్యముల నిమిత్తము లోగడ ప్రభుత్వ వుత్తర్వులో చేర్కొనబడిన కులాలను సాంఘిక విద్యాభివృద్ధి అవసరమైన వెనుకబడిన జాతులుగ పరిగణించెదరు. లంబీలు, దూదేకుల, మోప్లాలాంటి ముస్లిం జాతులు, షెడ్యూలు జాతులు షెడ్యూలు తరగతుల నుండి క్రైస్తవులుగా మారినవారు ఆ జాతి కాలో చేరెదరు.

(3) ఈ తరగతుల వారికి కనీస స్థానములు లభించేందుకు ఈరిజర్వేషన్ చేసినమాత్రమే అవకాశములను బట్టి అంతకు మించి చేర్చుకొన వచ్చును.

(4) రిజర్వు చేసి మటుమంటిన్నీ, చేయమటుమంటిన్నీ అన్ని స్థానములు నిరుటివలెనే నాలుగు ప్రాంతములు అనగా కర్నూలు, రాయలసీమ, తమిళ జిల్లాలు, పశ్చిమ కోస్తా జిల్లాలమధ్య పంచబడినవి.

(5) మెడికల్ కాలేజీలలో 20% స్థానములు ఆడవాళ్లకు ప్రత్యేకించెదరు.

(6) ప్రభుత్వమువారు నియమించే కమిటీలు వివిధ కేంద్రాలలో దరఖాస్తు దార్లను ఇంటర్వ్యూచేసి సెలెక్టు చేయుదురు. మెడికల్ కాలేజికి ఒకటి ఇంజినీరింగు కాలేజికి ఒకటి వ్యవసాయ పశువైద్య కళాశాలకు కలిపి ఒకకమిటీ మూడు కమిటీలు వుంటాయి. మదరాసు, ఆంధ్ర, అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు తలో కమిటీకి అధ్యక్షులుగా వుంటారు.

(7) షెడ్యూలుజాతి, షెడ్యూలు తరగతుల అభ్యర్థులు తప్ప మెడికల్ ఇంజినీరింగ్ కాలేజీలకు పార్టు III లో మొత్తమూర్కులలో వరసగా 45%, 50% తక్కువ వచ్చిన వారి దరఖాస్తులను పరిశీలించరు.

(8) విద్యార్థుల సెలెక్షనుకు ఈ క్రింది విశేషములనుగూడ ఆలోచనలోనికి తీసుకొనెదరు.

(1) ఇంటర్‌మీడియట్ పరీక్షలో పార్టు III లో వచ్చిన మార్కులు.

(2) ఆటలు, దేశీయ సైనికదళములో శ్రద్ధ.

(3) విద్యార్థుల అభిరుచి.

(4) శరీర సౌష్ఠవము.

(5) ఉన్నతవిద్యా విషయములోకటుంబ ఆర్థిక పరిస్థితినికూడ ఆలోచనలోనికి తీసుకొనెదరు.

విద్యలోను పంపులోను వెనుకబడియున్న జాతులవారిని 15వ జాతులను చేర్చుకునుచూ ఏప్రిలో 6 వ తేదీన ఒక పట్టికను ప్రభుత్వము ప్రకటించినది. అందులో తెలుసుజాతులు చేర్చు క్రింద తెలుపబడియున్నవి.

బడగ, చెప్పు, బిల్లవ బొంది, బోయ, దాసరి, దేవాంగ, దొమ్మర, దూదేకుల, యానాది, గవర, గౌడ (గవర్లు, కలాలి) ఈడిగ, (శెట్టి బలిజలోసహా) కెక్కుల (గంటూరుజిల్లా) జాంద్ర, జంగం, జోగి, కళింగ, సంసాల, విశ్వబ్రాహ్మణ, లబ్బి, లంబాడి, మహేంద్ర, (మేద) మంగలి, ముత్రాసులు, ఒడ్డె, పల్లి, పాములశెట్టి (గంజాం) సుగాలి, తీగెల, రజక, ఉప్పరి, బడ్డెబలిజ,(గంజాంవిశాఖ) యానాదవ ఎరుకుల.

దోపిడీకివచ్చి దొరకిపోయిన దొంగలు

ఎగువగడ్డలో 4 గురినిపట్టి బంధించిన సాహసి

పెనుగొండ, జూన్ 18: ఈ 13వ తేదీ రాత్రి మూలపిమ్మయ్య, బసవయ్య, హుస్సేన్, కంబాలప్ప అను నలుగురు దొంగలు, ఎగువగడ్డలో లింగయ్య అనువతని యింటిని దోపిడీ చేయుటకై వెళ్లగా, పదరు యింటి యజమాని లింగయ్య, యీనలుగురు దొంగలను అతి సాహసంతోపట్టి బంధించాడు. ఆమరునాడు సర్కిల్ ఇన్‌స్పెక్టరు గారు తమ సిబ్బందితోవెళ్లి యీ నలుగురు దొంగలను అరెస్టుచేసి స్థానిక స్టేషనరీ మేజిస్ట్రేటుగారి యెదుటనాజరుపెట్టగా 15 రోజులపాటు దొంగలను ర

గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ
1951 సం॥ జూన్ 20 బుధవారం
బ॥ ప్రథమ ప 3-7 తూ ప 8-16 పూపా తె 5-18 వర్జ్యం ఉ 6-58 ల 8-16 కు రా వ ప 4-41 ల 6-5 కు.
బ॥ ద్వితీయ జూన్ 21 గురువారం
గు॥ ద్వితీయ, వ 10-22 ఉపా రా 2-40వర్జ్యం ప 12-25 ల 1-50 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెరుగని దీక్షతోనిరతి పరమార్థ పరమార్థ
యజ్ఞప్రియము శత్రు మమకారజన్య కర్మ
కౌరుంగుడు నవిసేయనికి పరాయణము
పరమపురర్మపరమము కెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ జ్యేష్ఠ బ॥ ప్రథమ
బుధవారం

ప్రజాపార్టీ కార్యవిధానము

పాట్నా సమావేశము సమాప్తమైనది. భారత రాజకీయ రంగమున మరొకపక్షము వెలిసినది. రాబోవు ఎన్నికలందు కాంగ్రెసును ప్రతిఘటించుటే ఈ పక్షపు ప్రస్తుత కార్యక్రమము. పార్టీనాయకుడు పార్లమెంటరీ కార్యక్రమము ద్వితీయమని ప్రకటించెను. నిర్మాణ కార్యక్రమము కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీకి ప్రాణప్రదమన్నట్లు నూ చించి రి ఆ నిర్మాణ కార్యక్రమమును జయప్రదముగ సాగించుటకు రాజకీయాధికారము అవసరము గనుక పార్లమెంటరీ కార్యక్రమములో పాల్గొనుట తప్పనిసరి యగుచున్నదని తమ ద్విముఖ కార్యక్రమమును సమర్థించుకొనిరి.

నిర్మాణ కార్యక్రమములలోనికి రాజకీయములనుండి ప్రవేశపెట్టుట మహాత్ముని అభిమతము గాదు. భారతదేశ స్వాతంత్ర్య సంపాదనకు నిర్మాణ కార్యక్రమము సాధనయని గాంధిజీ ప్రబోధించెనేగాని నిర్మాణ కార్యక్రమ నిర్వహణకు భారతదేశ స్వాతంత్ర్యమును సంపాదించుట అవసరమని సూచించియుండ లేదు. ఆచార్య కృపలానీ నిర్మాణ కార్యక్రమమును అత్యంత ప్రధానముగ భావించిన, కాంగ్రెసునుండి వైదొలగకనే అట్టికార్యక్రమమును కొనసాగించియుండవచ్చును కాంగ్రెసు నాయకత్వముతో అసంతృప్తిచెందిన సర్వోదయ సంఘమును చేరి నిర్మాణకార్యక్రమమును కొనసాగించియుండవచ్చును. అందు నిమిత్తము ఒక ప్రత్యేక రాజకీయ పక్షమును కాంగ్రెసుకు ప్రతిగ స్థాపింప నవసరములేదు.

"కృపలానీ నిర్వర్తింప వలసిన మహత్తర విధి, నిర్వహింప వలసిన బ్రహ్మాండమైన కార్యక్రమముగలదు." అని గాంధిజీ చెప్పియున్నట్లును, ఆవిధి నిర్వహణకు నేడు తాను పూనుకొనుచున్నట్లును ప్రజాపార్టీనాయకుడు పాట్నా సభను ముగించును వెల్లడించిరి. కాంగ్రెసును విచ్ఛిన్నము చేయుటకు మహాత్ముడు ఆచార్య కృపలానీని ఒక సాధనముగ నుపయోగింప సంకల్పించెననుట కంటె గాంధిజీకి చేయు మహాపచారము మరొకటి యుండదు. కాంగ్రెసు సంస్థనుండి వైదొలగుచు, కాంగ్రెసు నాయకత్వముపై తిరుగుబాటుచేసి వేరొక రాజకీయ పక్షమును స్థాపించు సందర్భమున మహాత్ముని 'సంకల్పముల' ప్రసక్తి ఈవిధముగ తెచ్చియుండవలసినదికాదు

కాని గాంధిమహాత్ముని పేరు చెప్పుకొని కాంగ్రెసువారు తమ లోపములను కప్పిపుచ్చుకొని, ప్రజల విశ్వాసమును మారగొనుటకుప్రయత్నించుచుండిరని ఇంతవరకు వీరు విమర్శించుచు ఇప్పుడు వారుకూడ గాంధిమహాత్ముని ఉపయోగించుకొన చూచుట ఎంత మాత్రము సమంజసముగ లేదు. ఆత్మ విశ్వాసము లేనివారు చేయువనిమాత్రమే ఇది. కాంగ్రెసు ప్రభుత్వములను పదభ్రష్టము చేయవలెనని తీర్మానించుట సులభమే ఆ పనిని సాధించుట, అనంతరము 'ఆదర్శప్రాయమైన' ప్రభుత్వమును ప్రతిష్ఠించుట అంత సులభముగాదు. నేడు కాంగ్రెసును తొలగించి అధికార స్థానముల నాక్రమింపగల తాహతు, సామర్థ్యము ఉన్న రాజకీయపక్షము ఒక్కటి లేదు. ఆలోపమును తీర్చుటకే కృపలానీ ప్రభృతులు కిసాన్-మజ్దూర్ ప్రజాపార్టీని స్థాపించిరి ఈ పార్టీ అవతరణతో ఆలోపము తీరునట్లు కన్పించదు

పార్టీ పేరు విషయమునసే పాట్నాలో చేరినవారిమధ్య తీవ్ర అభిప్రాయ భేదములు ఏర్పడినవి బెంగాల్ 'యుగంతర్' వర్గమువారు సభనుండి వెళ్ళిపోవుటకూడ జరిగినది. తుదకు పాట్నా సమావేశము రంగాగారి "కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ" పేరును అంగీకరించినది:.ఆంధ్రలో రంగాగారు తమ ఈ వర్గమును ప్రకాశం పంతులుగారి డెమోక్రాటిక్ ఫ్రంటులో కలిపివేసి ప్రజాపార్టీని నెలకొల్పిరి. పాట్నా సమావేశమునుమాత్రము రంగా, పి సి. ఘోష్‌గార్లు కిసాన్-మజ్దూర్ ప్రజాపార్టీ నామధేయమునేఅంగీకరించెను. అయినను రంగాగారు పాట్నాసమావేశ బహిరంగ సభలలో పాల్గొనలేదు ఆంధ్ర ప్రజాపార్టీ అభిమతమును తెలుసుకొనిగాని తామొక నిర్ణయమునకు రాజాలమని రంగాగారు ప్రకటించిరి. ఆంధ్ర ప్రజాపార్టీ నాయకుడు శ్రీ ప్రకాశం పంతులుగారుమాత్రము అఖిలభారత పక్షములో పూర్తిగ చేరిపోయిరి ఉపనాయకుడు రంగాగారు ఈ విషయములో ఇంతవరకు ఒక నిర్ణయమునకు వచ్చియుండ లేదు. ఇందువలన ఆంధ్ర ప్రజాపార్టీ వ్యవహారములు ఎట్లుండునో చూడవలసియున్నది కంట్రోల్సు తొలగింపు విషయమున రంగాగారు, వారి అనుయాయులు పట్టుదలగ నుండిరి. పాట్నా సభ వీరి వాదమును తిరస్కరించెను.

సోషలిస్టు పార్టీతో సహకరించు విషయమునకూడ కొన్ని ప్రత్యేక సమస్యలున్నట్లు కన్పించుచున్నది. రంగాగారి ప్రజాపార్టీతో సహకరించుట అసంభవమని, ఆంధ్ర రాష్ట్ర సోషలిస్టుపార్టీ తీర్మానించియుండెను. అఖిలభారత సోషలిస్టుపార్టీ కార్యదర్శి అశోక మెహతాగారుకూడ ఆంధ్రలో సోషలిస్టు ప్రజాపక్షముల సహకారముగురించి ప్రస్తుతము ఎటూ చెప్పజాలమని, మొన్నటివరకు రంగాగారు కాంగ్రెస్ సంఘ అధ్యక్షులుగ నుండి సోషలిస్టులకు ప్రతికూలురుగ నుండుటే ఇందుకుకారణమని తెలిపిరి.

కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీనాయకుడు ఆచార్య కృపలానీ, సోషలిస్టు పార్టీనాయకుడు జయప్రకాశ నారాయణగార్లు తమ రెండుపక్షములు రాబోవు ఎన్నికలలో పరస్పరము సహకరించుకొనునని ప్రకటించిరి ఇట్టి సహకారము అన్నిరాష్ట్రములలో సాధ్యమాయను అనుమానము కల్గుచున్నది. ఈ అవాంతరములను అధిగమించుటకు రాష్ట్ర శాఖలకు కొంత స్వాతంత్ర్య మివ్వవలెనని సూచింపబడినది. ఒకరాష్ట్రమునందు సహాయ నిరాకరణ, మరొకరాష్ట్రమునందు పరస్పరసహకారము ఎంతవరకు ఆదరణ సాధ్యమో అనుభవముపై గాని వీరు గ్రహింపజాలరు

ప్రజాపార్టీ కార్యవిధానము, ప్రణాళికలు ఎట్లున్నను ఈ పరిస్థితులను గ్రహించి కాంగ్రెసు రాబోవు ఎన్నికలలో ఈపక్షత్రయ-సోషలిస్టు కమ్యూనిస్టు ప్రజాపక్షములు-సమష్టి ప్రతిఘటనను ఎదుర్కొనుటకు మార్గము సన్నద్ధము కావలసియున్నది.

జపాన్ శాంతి సంధి

అమెరికా ప్రతిపాదన పై చాంగ్‌కైషేక్ ఖండన

తైపే (ఫార్మోజా), జూన్ 18: జాతీయవాద చైనా ప్రభుత్వం పొల్గొనకుండా జపాన్‌తో జరుపుకునే శాంతిసంధిని "పైకంగా కాని, న్యాయశాస్త్ర రీత్యా కాని" సమర్థించడానికి వీలు లేదని జనరలిస్మో చాంగ్‌కైషేక్ ఈరోజున విమర్శించారు.

1949 ఫార్మోజాలో తిలదాచుకున్న తరువాత అంతర్జాతీయ వ్యవహారాలపై ఆయన ప్రకటన చేయడం ఇదే మొదటిపర్యాయం.

అమెరికా ప్రతిపాదనలపై ఆయన ఇంకా ఇలా విమర్శించారు:- "అట్టి సంధులు జరుపుకొనడం వల్ల జపాన్‌తో యుద్ధాన్ని అంతం చేయడం సాధ్యంకాదు. పైగా దూర ప్రాచ్యంలోని పరిస్థితి మరింత విషమించడానికి, ప్రపంచ యుద్ధానికి దారితీయడానికి, అవిరోవాదం చేయగలవు.

"చైనా రిపబ్లిక్‌పై జపాన్ చేసిన దురాక్రమణతో ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభమైనది. మిత్రదేశాలన్నిటిలో చైనాయే ఎక్కువ కాలం పోరాటం జరిపినది. దురాక్రమణ దారుల ఓటమికి చైనా అత్యధికంగా తోడ్పడినది.

"చైనా పాల్గొనకుండా జపాన్‌తో శాంతిసంధి జరుపు కొనడం వాస్తవానికి విరుద్ధమైన చర్య అన్యాయం కూడా.

అమెరికా, పాకిస్తాన్‌లకు అంగీకారం

కరాచీ, జూన్ 18: అమెరికా విదేశాంగశాఖాధికారి, జూన్ ఫాస్టర్ డల్స్ ప్రత్యేక ప్రతినిధి అయిన జూన్ ఎమ్. ఎలిసన్ ఈరోజున పాకిస్తాన్ విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి కె. ఎ. రహీమ్‌తో సంభాషణలు జరిపారు. ఈ చర్చల ఫలితంగా అమెరికా తీయూరుచేసిన జపాన్ శాంతిసంధి నుపయోగించుకొనే ప్రధాన సూత్రాలపై ఈ ఉభయ దేశాలకు అంగీకారం కుదిరినది.

ఇక్కడి అమెరికన్ రాయబారి కార్యాలయంలోని ఛార్జిడీ అఫైర్సు డబ్లియు. పెర్కిన్స్‌తో కలసి జూన్ ఎలిసన్ గత రాత్రి కరాచికి వచ్చారు.

ఇజ్రేల్‌తో సంధి పొసగదట

అజ్జంపాషా ఉద్ఘాటన

అంకారా, జూన్ 18: ఏక్యరాజ్యసమితి నిర్ణయాలను ఇజ్రేల్ పాటించ నంతవరకు అరబ్ రాజ్యాలకు, ఇజ్రేల్‌కు సంధి పొసగే అవకాశంలేదని అరబ్ లీగు ప్రధాన కార్యదర్శి అజ్జంపాషా నిన్న ఇక్కడ ప్రకటించారు.

"అరబ్ రాజ్యాలన్నీ ఇప్పటి మట్టుకు విడివిడిగా ఉన్నవి. అయితే సకాలంలో ఈ విభేదాలన్నీ అంతరించి, ఈ రాజ్యాలు ఒకటి కాగలవు" అనికూడా ఆయన చెప్పారు.

సమ్మె యెంత అనర్థదాయకమో ఆలోచించండి

రైల్వే పనివారికి శ్రీ జగజీవన్‌రామ్ సలహా

పాట్నా, జూన్ 18: సమ్మెచేస్తామని రైల్వేపనివారు బెదరించడం యిది మొదటి సారికాదు. ప్రతి సంవత్సరం వారీవిధంగా బెదరిస్తూనే వున్నారు. సమ్మెచేయడానికి గల హక్కును నేను తీసివేయగోరుట లేదు. కాని ఈ ఆయుధాన్ని ప్రయోగించడంవల్ల కలిగే అనర్థాన్ని గూర్చి వారు బాగా ఆలోచించాలి.' అని భారతప్రభుత్వ కార్మికశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌గారు నేడు యిక్కడ చెప్పారు.

శ్రీ జగజీవన్‌రామ్‌గారు రైల్వేపనివారి సభలో ఉపన్యసిస్తూ రైల్వేపనివారి కోర్కెలు న్యాయసమ్మతమైనవే నన్నారు. వారి పరిస్థితులు సంతృప్తికరంగా వున్నవని చెప్పడానికిగూడ వీలు లేదన్నారు. కాని ఇతర పనివారి స్థితిగతులకంటె, ముఖ్యముగా వ్యవసాయకూలీల స్థితిగతులకంటె రైల్వే కార్మికుల స్థితిగతులు మెరుగుగానున్నవని గ్రహించాలన్నారు.

భారతదేశంలో రాజకీయ శాయకులు స్వార్థమునకై కార్మికులను ఉపయోగించుకొనుచుండుట కోదనీయమని శ్రీ జగజీవన్‌రామ్‌గారన్నారు. కేంద్రమైన సంతవరకు కార్మికులే ట్రేడ్ యూనియనను శాయకులుగా పుంజేట్లు చూడవలసి నేను కృషి చేస్తున్నాను. ఇందుకు కార్మికులు సహకరిస్తున్నారు. నేను పందలకొలది కార్మిక శాయకులను చూచాను. ట్రేడ్ యూనియన్లు దేశ్వరచడమే విరివని. సమ్మె చేసేదనని వీరు యజమానులను బెదరించి యజమానులు యెదో విధమైన లాభం చూపగానే సమ్మెను ఆపు చేస్తున్నారు. కార్మిక సంబంధాల బిల్లును శాసనంగా చేయించాలని నేను ఆతృపడు చుండుటకిదే కారణము. కొంతమంది దీనిని 'సల్లబిల్లని' చెప్పుచున్నారు. కాని కార్మికుల నిజప్రయోజనములు నాకు తెలియును, వారికేది క్షేమమో, ఏది లాభమో నాకు తెలియును. ఎట్టి ప్రతిఘటన బెదరింపులకు లొంగి వచ్చినను ఈ బిల్లును పార్లమెంటుచేత ఆమోదింప చేయడానికి నేను కృత నిశ్చయుండనుగా నున్నాను' అని శ్రీ జగజీవన్‌రామ్‌గారు ప్రకటించారు.

పరిశ్రమలను జాతీయం చేయడంవిషయమై శ్రీ జగజీవన్‌రామ్‌గారు ప్రస్తావిస్తూ రైల్వేలను జాతీయం చేసిన తరువాత ఆధికారులకు సాధారణోద్యోగులకు మధ్య వైషమ్యం పెరుగ్గడవదన్నారు. ఇట్టి వైషమ్యమే యితర పరిశ్రమలలోగూడ యేర్పడియెడల పరిశ్రమలను జాతీయం చేయడం తనకు సమ్మతం కాదన్నారు. పరిశ్రమలు జాతీయమైనప్పుడు ఆఫీసర్లు సామాన్య ఉద్యోగులు సహకార భావమునను, సమాన భావమునను వ్యవహరించాలన్నారు.

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ

జెనీవా, జూన్ 18: అంతర్జాతీయ కార్మిక వ్యవస్థతీర్మానాల సంఘానికి భారత ప్రతినిధి శ్రీ సీతారామరెడ్డి అధ్యక్షులుగా ఎన్నికయినారు.

అమెరికను గోధుమల రవాణా

మొదటినౌక ఇండియాకు బుధవారం బయలుదేరును

వాషింగటను, జూన్ 18: "జూన్ పెస్టరు కండాల్" అను లిబర్టీ నౌకమీద 9,600 టన్నుల అమెరికను గోధుమల సరకు ఎక్కించబడి ఫిలడెల్ఫియా రేవునుండి రవాణాచేయబడుతున్నది. ఈనౌక ఆరేవునుండిబుధవారము నాడు ఇండియాకు బయలుదేరును. రేవు సంగళశాఖవారము నాటికి రమారమి 8 వేల టన్నులవరకు సరకు నౌకమీద కెక్కించబడును. నౌకలో ఈ సరకును ఎక్కించునప్పుడు చూచుటకై అమెరికాలోనున్న భారతీయ రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గారును, ఇండియాలోని అమెరికను రాయబారియగు లాయిహెండర్సనుగారును, అమెరికా ప్రభుత్వము తాలూకు ఆర్థిక సహకార శాఖాధికారులు కొందరును వాషింగటను నగరమునుండి రైలుమీద ఫిలడెల్ఫియాకు పోవుచున్నారు. ఆ రైలునుకు వీరికొరకొక ప్రత్యేక పెట్టెను తీసివేసిరి.

అమెరికా దేశమంతటను రేవుపనివాండ్ల సమ్మెలిప్పుడు జరుగుచున్నది. నౌకపులు కూడ సమ్మెచేసిరి. నౌకపుల సంఘమువారితో నేడుదయము అమెరికా ప్రభుత్వపు ఆర్థిక సహకార శాఖాధికారులు మాట్లాడిరి. కార్మికులుసమ్మె నౌకపులసమ్మె ఎట్లా ఉన్నప్పటికీ, భారతదేశానికి ఆహారధాన్యాలను రవాణా చేయుటకుగాను పని వాండ్లు పని చేయుట అంగీకరించాలి.

ఈ సమ్మె శనివారంనుంచీ పాకుతోంది ఇంచుమించు అమెరికాలో ప్రతిపెద్ద రేవుపట్టణములోను నౌకలు కదలక స్తంభించియున్నవి. కొరియాయుద్ధానికి పోవలసిన సామగ్రులున్నూ యితర యుద్ధావసర వస్తువులున్నూ మాత్రమే రవాణా అవుతున్నవి. అవిగాక, ఆర్థిక సహాయాధికారులు రవాణా చేయదలచిన సరకులు కొన్ని ఎసుమతి యగుచున్నవి. కాని, ఇండియాకు యీ గోధుమల సరకును రవాణాచేయుటకు నావికా సంఘ అధికారులతో ఆర్థిక సహకార శాఖాధికారులు నేడుదయము మాట్లాడగా ఒకగంట సంప్రతింపు జరిగినతోడనే నావికా సంఘాధికారులు అంగీకరించిరి.

భారతదేశానికి అమెరికా ప్రభుత్వము సప్లయి చేయుటకు అంగీకరించి పటువంటి 20 లక్షల టన్నుల ఆహారధాన్యములో 9,600 టన్నుల ధాన్యం సరకుతో మొదటినౌక బుధవారంనాడు అమెరికానుంచి బయలుదేరుచున్నది.

అర్జెంటినా గోధుములు

దక్షిణ అమెరికాలోని అర్జెంటినాదేశమునుండి మూడునౌకలు వెరసి 19,698 టన్నుల గోధుమ సరకుతో బొంబాయిరేవుకు చేరెను. ఒకనౌకలో 45,834 బుష్టల శ్రేష్ఠమైన ఇరాకు ఖర్జూరుపండు వచ్చింది.

అమెరికా ధాన్యం వచ్చినా ఆహార ధాన్యాల కంట్రోలు తొలగదు

బొంబాయి మంత్రి ఉద్ఘాటన

బొంబాయి, జూన్ 18: అమెరికా నుంచి ఆహారధాన్యాలు వచ్చినా, కంట్రోలును తొలగించడం అంటూ లేదని బొంబాయి సరఫరా మంత్రి శ్రీ దినకర్ రావు దేశాయ్ నేడు ఉద్ఘాటించారు.

త్రిపురసంస్థాన క్షామం

అగర్తాలా (త్రిపుర), జూను 18: త్రిపుర సంస్థానములో బియ్యముధరలు విపరీతముగా పెరిగినవి. అగర్తాలా ప్రాంతములో ఒక రైల్వే మణుగుబియ్యము అనగా సుమారు 26 పళ్ళ బియ్యం అనగా 89 శేర్లబియ్యం రూ 50 లకు పైగా అమ్ముచున్నది. అధికారులకు యీ దుస్థితిని ఎరుకపరచుటకు మీటింగులు జరుపబడుచున్నది.

బీహారులో 7,500 టాకల బియ్యం పాపులు తెరువబడినవి. 1 కోటి 80 లక్షల మంది జనులకు యీ టాకలద్వారా ఆహారధాన్యాలు సప్లయి చేయబడుచున్నది.

పర్షియా ప్రతిపాదనకు బ్రిటన్ సమాధానం

టెహరాన్, జూన్ 19: టెహరాన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెపర్డు నేటి ఉదయం పర్షియా రాజు ఫారేజా పహలవిని కలుసుకున్నారు.

ఆంగ్లో-ఇరానియన్ సూయెసంస్థ ప్రతినిధి వర్గంతో సంభాషణలు జరపడానికి సరళంగా పర్షియా ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు చేసినది. ఆ ప్రతిపాదనలకు బ్రిటిష్ ప్రభుత్వం పంపిన సమాధానం గురించి తెలియపరిచే నిమిత్తం బ్రిటిష్ రాయబారి స్వయంగా పాలుదర్శించారు.

నేటిరాత్రి పర్షియా ప్రభుత్వంతో సూయెసంస్థ ప్రతినిధి వర్గంవారు జరిపే సమావేశంలో ఈ సమాధానం అధికారరీత్యా అందచేయబడుతుంది.

పర్షియా ప్రతినిధి వర్గనాయకుడుగా వ్యవహరిస్తున్న ఆర్థిక శాఖామంత్రి ఆలీ దరస్తే అనారోగ్యం కారణంగా తన నాయకత్వానికి రాజీనామా ఇచ్చినట్లు నేడిక్కడ అధికారరీత్యా ప్రకటన జరిగినది.

తనకు విస్తృతాధికారాలులేకపోతే నిరసనతో ఆయన రాజీనామా ఇచ్చినట్లు అభిజ్ఞ వర్గాలవారు తెలుపుకున్నారు.

పర్షియా సూయెసంఘఉపధ్యక్షుడుషయ్యద్ ఆలీ పాయిగన్ ఆయన స్థానంలో ప్రభుత్వ ప్రతినిధి వర్గనాయకుడుగా వ్యవహరిస్తారు.

జనవరి అంతమున ఎన్నికల పరిసమాప్తి

శ్రీ సుకుమారసేన్ ప్రకటన

జయపూరు, జూన్ 18: రాబోవు జనవరి అంతములో భారతదేశమంతటి ఎన్నికలు పూర్తి అవుతవని, సూక్ష్మ శాసనసభలు మార్చిలో సమావేశము కాగలుగుతవని ఎలెక్షను కమిషనరు శ్రీ సుకుమార సేన్‌గారు నేడిక్కడ పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ చెప్పారు. రాజస్థాన్‌లో ఎన్నికలు డిసెంబరు మొదటివారంలో ప్రారంభమై డిసెంబరు ఆఖరువారంలో పూర్తి అవుతవన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా చేనేత సత్యాగ్రహ ప్రారంభం

మద్రాసులో 76 గురి అరెస్టు

మద్రాసు, జూన్ 19: నేడు సెక్రటేరియేటుపద్ద సత్యాగ్రహం చేయుటకై చాకలిపేట శిబిరమునుండి యం. రామకృష్ణయ్య, డి. లింగయ్యగార్ల నాయకత్వమున బయలుదేరిన రెండు సత్యాగ్రహ దళములు తిరువత్తూరు హైరోడ్డుమీదను, శ్రీమతి కె. నాగమాంబాగారి నాయకత్వంక్రింద బయలుదేరిన ఒక స్త్రీలదళం శ్రీరామపురం లోను, శ్రీమతి యం. జయలక్ష్మిగారి నాయకత్వాన బయలుదేరిన మరొక స్త్రీలదళం సెక్రటేరియేటులోను అరెస్టయి పోలీసు లాకప్‌లో నుంచబడిరి. మైలాపూరులో 11 మంది, చూలైలో 11 మంది, ట్రిప్లికేనులో 5 గురు అరెస్టయినారు. యీనేళ మొత్తం 76 గురు అరెస్టయినట్లు వీరిలో స్త్రీలు, పిల్లలు 27 మంది ఉన్నట్లు తెలుస్తున్నది.

తెనాలి

స్థానిక చేనేత కాంగ్రెస్ యాజమాన్యాన, తాడిపర్తి వెంకటేశ్వర్లు, రాచాబత్తుని అంజనేయులుగార్ల నాయకత్వాన 44 మంది సత్యాగ్రహులు యీ 16 వ తేదీ మధ్యాహ్నం డిప్యూటీ కలెక్టరుగారి కార్యాలయ ఆవరణలో సత్యాగ్రహం ప్రారంభించారు. చేనేత వారి కోర్కెలను వెల్లడిస్తు నినాదాలు చేశారు. జిల్లా కలెక్టరుగారు, యినటనే మకాం ఉన్నారు. కాని వారేమీ కల్పించుకొ లేదు. సాయంకాలము 6 గం॥ లకు రాబి సత్యనారాయణగారు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ సభలో పలువురు ఉపన్యసించారు.

కాళహస్తి

ఇచట చేనేతవారు 16 వ తేదీ లగాయితూ, స్థానిక తహసీల్దారుగారి కార్యాలయంవద్ద సత్యాగ్రహం పాగిస్తున్నారు.

మంగళగిరి

పట్టణ చేనేత కాంగ్రెస్‌వారి ఆధిపత్యాన వెనిగండ్ల గోపాలరావు, జొన్నాదుల వంకట రత్నం, జి. జనం భాస్కరరావుగార్ల నాయకత్వాన, 45 మంది చేనేతవారు యీ 16 వ తేదీనుంచీ స్థానిక డిప్యూటీ తహసీల్దారు కార్యాలయంవద్ద సత్యాగ్రహం పాగిస్తున్నారు.

నర్సాపురం

రాష్ట్ర చేనేత కాంగ్రెస్‌వారి ఆదేశం ప్రకారం, తాలూకాలో వివిధ గ్రామముల నుండి 500 మంది చేనేత పారిశ్రామికులు వచ్చి, స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద యీ 16 నుంచీ సత్యాగ్రహం సాగిస్తున్నారు. 16 వ తేదీ ఉదయం సత్యాగ్రహం శిబిరం వద్ద తాళ్ళకోట వీరయ్యగారు జండా ప్రతిష్ఠించారు. వి. మాదవరయ్యగారి నాయకత్వాన బయలుదేరిన సత్యాగ్రహదళం తమ కనీసకోర్కెలను నినాదముల రూపేణా వెల్లడించుకొంటూ పట్టణ వీధులగుండా ఊరేగింపుగా బయలుదేరి తాలూకా కచ్చేరివద్దకు వచ్చారు. తాహసీల్దారుగారు, చేనేతవారి కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేస్తానని చెప్పారు. 17 వ తేదీన తాలూకా కచ్చేరీముందు, గోపాలరెడ్డిగారు లేపాక్షి చిత్రకళా ప్రదర్శనమును ప్రారంభించుటకు యేర్పాటైన సభముందు, విజ్ఞాపన ప్రదర్శనాలు చేశారు.

పెనుగొండ

స్థానిక చేనేత పారిశ్రామికులు, యీ 16 వ తేదీ ఉదయం శిబిరంలో సమావేశమై, ఆ రోజునుండి సబ్‌కలెక్టర్ కార్యాలయం యెదుట సత్యాగ్రహం ప్రారంభించుటకు నిశ్చయించుకొన్నారు,

రొద్దం గ్రామంనుండి యీ 16 వ యం. ఈశ్వరయ్యగారి నాయకత్వాన, 11 మంది సత్యాగ్రహులు సబ్‌కలెక్టరుగారి కార్యాలయంవద్ద సత్యాగ్రహం ప్రారంభించారు వారి కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేస్తానని సబ్‌కలెక్టరుగారు చెప్పారు.

బందరు

రాష్ట్ర చేనేత కాంగ్రెసు ఆదేశానుసారము జిల్లాలోని వివిధ తాలూకాలలోనిచేనేత కాంగ్రెసు సభ్యులు 12వ తేదీని యి చ్ఛ పురమందిరములో సమావేశమై బందరు కలెక్టరుగారి ఆఫీసు వద్ద జూన్ 16, 18, 20 24 తేదీలందును, 19, 25, 26వ తేదీలందు అవని గడ్డలో తాలూకా ఆఫీసు వద్దను 21వ తేదీన చెఱవాడలోని సబ్ కలెక్టరు ఆఫీసు వద్దను నూజివీడు తాలూకా ఆఫీసు ఎదుటను సత్యాగ్రహంచేయుట తీర్మానించుకొన్నారు.

ఈ తీర్మానం ప్రకారం బందరులోని చింతలనుంచి పారెం శిబిరము నుండి 16వ తేదీ ఉదయం 11 మంది చేనేత పారిశ్రామికులు వారి మామూలు నినాదాలతో ఊరేగింపుగా కలెక్టరుగారి ఆఫీసుకు వెళ్ళి అచ్చట అరగంటసేపు సత్యాగ్రహం జరిపారు. 18వ తేదీన గూడా యిదేవిధముగా సత్యాగ్రహం జరిపారు.

కడప

ఈ తాలూకా చేనేత పారిశ్రామికులు యీ 16 నుండి సత్యాగ్రహం ఆరంభించారు. జి. కా. వెంకట సుబ్బయ్యగారి ఆశీర్వాదం పొందిన చేనేత సత్యాగ్రహులు కలెక్టరు కార్యాలయంవద్దకు పూరేగింపుగా వచ్చి రెస్ట్రిక్టైల్ కంట్రోలు ఆఫీసరుగారి కార్యాలయం ఎదుట నినాదాలుచేశారు. సత్యాగ్రహులకు నాయకత్వం వహించిన వనమాల వెంకయ్యగారు చేనేతవారి కనీస కోర్కెలను ఆఫీసరుగారికి నివేదించారు. సానుకూలంగా నిన్ను అధికారి చేనేతవారి పరిస్థితులను పాలుపూతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వారు తప్పనిసరిగా ఆహారధాన్యాలను యితర దేశాలనుండి దిగుమతి చేసుకొని వాటికిబదులు నూలు ఎసుమతి చేస్తున్నదనీ, అయినప్పటికీనీ యీ జిల్లాలో మార్చి, ఏప్రిల్, మే మాసాలలో వరుసగా 402, 941, 468 బేళ్ల నూలు పోటాయించాలనీ, యీ మాసంలో అప్పటికే 362 బేళ్లు నూలు అందినదనీ అన్నారు.

కమలాపురం

ఈ 16 వ 28 గురు చేనేత సత్యాగ్రహులు స్థానిక డిప్యూటీ తహశీల్దారుగారి కార్యాలయంఎదుట సత్యాగ్రహ ప్రదర్శనలు చేశారు.

కొరియా యుద్ధం

కమ్యూనిస్టు ప్రతిఘటన ఎదుర్కొనడానికి సన్నాహాలు

టోకియో, జూను 19: ఎట్టి కమ్యూనిస్టు ప్రతిఘటనవచ్చినా తట్టుకోడానికి వీలుగా సమితి ముఖ్యబలాలు ఛోర్వాన్ - ప్యాంగ్యాంగ్, కుంహ్వా శ్రేణిలో మొహరిల్లి వున్నాయి.

కమ్యూనిస్టులు ప్రస్తుతం ప్యాంగ్యాంగ్‌కు, ఛార్వాన్‌కు ఉత్తరంగా బలాలను తిరిగి చేకూర్చుకుంటూ, యుద్ధానికి సన్నద్ధం అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

కుంహ్వాకు తూర్పుగా కమ్యూనిస్టులు, సమితిబలాలు కొన్ని తెలపడి, ఆయిదుగంటల సేపు హోరాహోరీగా పోరినట్లున్నూ, ఆఖరికి కమ్యూనిస్టులు ఆయుధాలుఅప్పిదవలి పారిపోయినట్లున్నూ, అష్టమ సైన్య కార్యాలయం ప్రకటించింది.

ఇంకేవద్ద సమితిబలాలు కమ్యూనిస్టులను వెనక్కు నెట్టి కొత్త స్థావరాలను కైవశం చేసుకొన్నాయి. కౌన్‌సాంగ్‌వద్ద కమ్యూనిస్టులు ఎదురు ముట్టడులు ప్రారంభించినట్లు, వాటిని సమితిబలాలు అదిమివేసినట్లు వార్తలు వస్తున్నాయి

కమ్యూనిస్టుల రక్షణ వలయాల వెనుకతట్టుకుపోయి వచ్చి విమానికులు చేరవేసిన వర్తమానాన్ని బట్టి చూస్తే కమ్యూనిస్టు మరో ముట్టడికి సన్నాహాలు చెస్తున్నట్లు అర్థమవుతున్నది. ఎట్టి కమ్యూనిస్టు విజృంభణనైనా ఎదుర్కొనడానికి తాను సిద్ధంగావున్నా జనరల్ వాన్‌ఫ్లీట్ ప్రకటించారు.

కొరియా అన్ని రంగాలలోనూ, కమ్యూనిస్టు ఎదురు ముట్టడులు సాగించి సమితిసేనల పురోగమనాన్ని అరికట్టినట్లు రాత్రివరకు వచ్చిన వార్తలు పేర్కొంటున్నవి. ఈ సారి కమ్యూనిస్టు విజృంభిస్తే, విమానాలనుగూడా తెచ్చుకొని మరీ విజృంభిస్తాననీ పుకార్లు ఇప్పుట బాగా ప్రబలుతున్నాయి.

ఎన్నికలరిహార్సలు

మదరాసు, జూన్ 19: మదరాసులో ఎన్నికల రిహార్సలు యీవాళ జరిపించేరు. అన్నాపిళ్లై విధియందు కాంగ్రెసును నూర్లలలో పోలింగు స్టేషనులు ఏర్పాటు చేశారు. 8 వీధులు ఒక యూనిటుగా నిర్ణయించి, ఓటరుల జాబితాలోనున్న 1635 ఓటరులుగల ప్రాంతం ఒక యూనిటుగా ఎంచిరి. అందు 746 పురుషులు, 889 స్త్రీలు. ఉదయం కాంగ్రెసును ప్రచారం మాటాడు ద్వారా ఆవీధులలో ఓటరులందరిని ఓటు చేయమని హెచ్చరించారు.

పోలింగు బూతులు మూడు ఏర్పాటు చేశారు. ఓటరు లోనికి పోయేముందు అతిన్ని జాబితాలో పేరుప్రకారం గుర్తించి ఒక సమాస్తార్డు యిస్తారు. లోన యింకో ఉద్యోగి ఓటు కాగితం యిస్తారు. ఓటు రహస్యంగా వేసినాక, వెలుపలకు రాగానే, కేంద్ర శాసనసభ ఓటు వేయుటకు పెట్టెకు, సెంబరు రాసి యిస్తారు. జాబిప్రకారం పెట్టెలో ఓటు వేసినాక సర్టుకార్డు తీసుకుంటారు. నేడు ఎన్నికలో వల్లురు అభ్యర్థులు ఉంటారని ఎంచి, జాల్లు పెట్టెలు పెట్టి వాటి (1) మద్రాసెట్టు, (2) పెయ్యి (3)పద్మం(4)మండుతున్న కర్రగుర్తులుచిత్రించారు. నేడు ఓట్లు లెక్కించరు. ఏర్పాటులు సరిగాచేయగలరో లేదో చూచుకొనుటకు యిదిచేస్

కావలెను

ప్లాను అయిన కాంపౌండరు రాజమండ్రి ఫెయిరీ ఫ్రైస్ డిపో ఉచిత ప్రసూతి వైద్యాలయమునకు, జీతము రు 40/- సంవత్సరమునకు రు 2/- యింక్రిమెంటును 60/-. రిటైరు అయిన వారైనా పనికివచ్చును ఇంటనే దరఖాస్తు పెట్టవలెను.

దంగేటి నారాయణస్వామి,
కార్యదర్శి.
రాజమండ్రి, ది 11-6-51.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయునదేమనగా, వం 88, గెడ్డిరామన్ వీధి, జార్జిటౌన్, మద్రాసులో "యం. రంగనాధయ్య" జ్యాయలర్సు, ఆను పేరిట వ్యాపారము సాగించుచు ఇప్పటివరకు భాగస్వాములై యుండిన యం. రంగనాధయ్య, సి. రంగనాధయ్యల భాగస్వామ్యము (పార్టనర్ షిప్పు) పదరు సి. రంగనాధయ్య ఫరమునుండి విరమించుకొనుటవలన రద్దుచేయబడినది.

పదరు మూడీ ఫరమునకు రావలసిన, లేక ఆ ఫరము ఇవ్వవలసిన అప్పులు అన్నియూ యం. రంగనాధయ్యగారిచే స్వీకరింపబడును, చెల్లింపబడును. పదరు వ్యాపారము యం. రంగనాధయ్య సాగించుచుండెదరు.

మద్రాసు. 16-6-51. } యం. రంగనాధయ్య, సి. రంగనాధయ్య.

ఇదిగో!! దక్కని సంతానం కుటుంబ జీవనానికి భాగ్యం॥ ఆరోగ్యమైన జనం దేశమాతృ పాదాగ్యం—॥ కర్మవ్యాధులు దుర్లగొట్టుకుని ఆరోగ్యం పొందాలంటే—32 సంవత్సరాల అనుభవంగల 'మాతో సలహా చేయండి—॥

రెడ్డి అండ్ కో (Regd)

గోపాలపురం. P.O. తూ॥ గో॥ జిల్లా.
పయా। తణుకు.

పెండరు

మద్రాసు గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

గూడూరు సబ్ స్టేషన్‌లో శిబ్బంది

నివాసములు నిర్మించుటకు సీలు వేసిన టెండర్లు టెండరుదార్ల పేర్లతో, వాల్తేరు ఆర్. ఎస్. జాబా గార్డెన్సు, ట్రాన్సుమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (సౌత్) సూపరింటెండింగ్ యింజనీరు గారి చేత 18-7-51 సా. 3 గం॥లవరకు తీసుకొనబడును.

టెండర్లమీద "సెల్లూరుధర్మాల్ స్కీం-గూడూరు సబ్ స్టేషన్ వద్ద శిబ్బంది నివాసములు నిర్మించుట-స్పెసిఫికేషన్ సి 478" అని సూపర్‌స్క్రయిబ్ చేయవలెను.

2. ప్లాను లతో స్పెసిఫికేషన్ నం. సి. 478 కాపీలు, అమ్మకం పన్నుతో సహా నం. సి. 478 స్పెసిఫికేషను రు. 17-4-0 చెల్లించి, వాల్తేరు ఆర్. ఎస్. ట్రాన్సుమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (సౌత్) సూపరింటెండింగ్ యింజనీరు నుండి గాని, నెల్లూరులోని, నెల్లూరు ధర్మాల్ స్కీం, సివిజనల్ ఎలెక్ట్రికల్ యింజనీరు నుండి గాని పొందవచ్చును. ఈ సొమ్ము వాపసుచేయబడదు.

8. డిపార్టుమెంటల్ ఫారములో గడువు వాటికి దాఖలుచేయని టెండరు నిరాకరింపబడును.

ఎల్. ఏకాంబరం,
సూపరింటెండింగ్ యింజనీర్.
ట్రాన్సుమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (సౌత్) వాల్తేరు ఆర్. ఎస్.

ఈరోజు ఎక్కడికయినా సరే.....

డార్జిలింగు.
[బాగ్‌డోగ్రా]
షిలాంగ్
[గౌహతి]
దిబ్రుగర్
ఢక్కా
కలకత్తా
నాగపూర్
బొంబాయి
బెంగుళూరు
మదరాసు
విశాఖపట్నం
భువనేశ్వర్

...విమానంలో ప్రయాణం చేయండి.

ఎయిర్వేస్ ఇండియా

క్రీడా రంగం

వెస్టర్న్ ఇండియా బాడ్మింటన్ సింగిల్స్ ఫైనల్‌లో

దావీందర్ మోహన్ గెలుపు

బొంబాయి, జూన్ 18: వెస్టర్న్ ఇండియా బాడ్మింటన్ ఛాంపియన్ షిప్పు సెమ్సు సింగిల్సు ఫైనల్‌లో ఇండియా ఛాంపియన్ దావీందర్ మోహన్ నేటి సాయంకాలం 15-6, 15-10 పాయింట్లతో అమృతలాల్ దివాన్‌ను ఓడించారు.

పురుషుల సింగిల్సు ఫైనల్‌లో శ్రీమతి సుందర్ పట్వర్ధన్ 12-9, 11-0 పాయింట్లతో సుంతాజ్ బోట్వాలాను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్సు సెమిఫైనల్‌లో వరంజిత్ లాల్ సుదన్, శ్రీమతి సుమన్ జోధర్‌లు 15-1, 15-4 పాయింట్లతో బాలభిగవత్, శ్రీమతి ఇందు పంజేలను ఓడించారు. రెండవ సెమి ఫైనల్‌లో గజవన్ ఫుర్కా, శ్రీమతి నిర్మలా దీక్షిత్‌లు 9-15, 15-11, 15-3 పాయింట్లతో మనోహర్ భోపర్డీకర్, శ్రీమతి తెహ్మీనా కేకీలను ఓడించారు.

విల్లింగ్డన్ కప్ హాకీ

మద్రాసు, జూన్ 19: నేటి సాయంకాలం స్టేడియమ్‌లో జరిగిన విల్లింగ్టన్ కప్ హాకీ టూర్నమెంటు ఆటలో కెంగల్పట్టు రిజర్వు పోలీసుజట్టు 3-0 పాయింట్లతో ఇస్లాం జింఖానాజట్టును ఓడించారు.

ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, జూన్ 19: నేటి సాయంకాలం ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో ఎస్. బి. ఎ. ఎ. గ్రౌండులో లిలక్ మాతి, బింగోస్పోర్టున్సక్లబ్ జట్టులకు రెండవ పర్యాయం జరిగిన ఆట తిరిగి డ్రా అయినది. ఏ పక్షంవారు గోలుచేయలేదు

థామస్ కప్ బాడ్మింటన్ పోటీలు

లండన్, జూన్ 18: ఈ ఏడాది జరిగే థామస్ కప్ బాడ్మింటన్ టూర్నమెంటులో మలయాతో కలసి తొమ్మిదిదేశాలు పోటీ చేయనున్నవి.

యూరోపు ప్రాంతపు పోటీలో డెన్మార్కు, ఇంగ్లండు, హాలెండు, ఫ్రాన్సుదేశాలు పాల్గొంటవి.

అమెరికా ప్రాంతపు పోటీలో కెనడా, అమెరికాలు, పసిఫిక్ ప్రాంతపు పోటీలో ఇండియా, తాయిలాండు, ఆస్ట్రేలియాలు పాల్గొంటవి.

పసిఫిక్ ప్రాంతపు మొదటి రౌండులో ఇండియా, తాయిలాండుల పోటీ బొంబాయిలో జూన్ 30, జూలై 1 తేదులలో జరుగుతుంది. ఈ రౌండులో గెలుపొందే దేశం అక్టోబరు 31 వ తేది ప్రాంతంలో ఆస్ట్రేలియాతో పోటీచేస్తుంది.

రేడియో

జూన్ 21 గురువారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 నుండి 8-15 వరకు అంగ్లమున వార్తలు.

మ॥ 1 మద్రాసు (బి) వరకు 1-30 అంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 నుండి 2 వరకు తెలుగున వా॥ 4 నుండి 4-30 వరకు చిత్రవాణి (బి).

సా॥ 5-30 చిత్రపు సన్నాదేవి 6 అంగ్లమున వా॥ 6-10 పౌనిక ప్రకటనలు జాతీయదినము 6-20 కె ఎల్ సైగల్ (బి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం-మద్రాసు (బి) వరకు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థులకార్యక్రమము మద్రాసు (బి) వరకు. 7-30 సంగీతము. 7-45 చిత్రపు సన్నాదేవి 8 వ్రతనాథం-నాటిక రచన-విశ్వనాథ సత్యనారాయణ. బందా కనకలింగేశ్వరరావు, వి కేశుడు, ఎమ్. జాగర్లమ్మ, దుర్గాప్రసన్నం వర్గ. విశ్వనాథ. త్రిదర్ 9 అంగ్లమున వా॥ 9-15 నుండి 9-30 వరకు పురాణం పురుషోత్తం.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 హ్యాగరకము 7-15 కమిళమున వా॥ 7-30 ఎ. రామమూర్తి 8 నుండి 8-15 వరకు అంగ్లమున వా॥ మ॥ 12-30 ఎ. సుందరేశన్ 1 మహిళాసుందరి ఆటపాటలోన-సుందరివారిగేయము కాంతకలు-అంతక ప్రసంగము- శ్రీ. దుర్గాబాయి పారంగి జాలరేతల సంరక్షణ. వైద్యుని ప్రసంగము 1-30 అంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 విశ్వసంగీతము (బి) 2 తమిళమున వా॥ 2-10 హిందీపాఠము (తమిళమున) 2 30 నుండి 2 45 వరకు గానమాలిక (బి) 4 మదరాసు (ఎ) వరకు 4-30 నుండి 5 వరకు పాశ్చాత్యసంగీతము (బి)

సా॥ 5-30 ఎన్ అంగముత్తుపిళ్ళై-నాదస్వరం 6 అంగ్లమున వా॥ 6-10 పౌనిక ప్రకటనలు, వాతావరణము (అంగ్లమున) 6-20 మహారాజపురం వి కోదండరామన్ 7 క్లారి టో- వీణవిద్వాంసుడు 7-15 తమిళమున వా॥ 7-30 తమిళమున ప్రసంగము 7-45 మద్రాసు (బి) వరకు. 8-15 రాగం తానం, పల్లవి. ద్వారం వెంకటస్వామినాయుడు-వయోలిన్ మద్రాసు ఎ. కణ్ణన్-మృదంగం 9 అంగ్లమున వా॥ 9-15 అంగ్లమున ప్రసంగము 9-30 మద్రాసు (బి) వరకు. 10 నుండి 10-30 వరకు పాశ్చాత్యసంగీతము (బి).

మద్రాసు (బి)

ఉ॥ తెలుగున వా॥ 7-15 అనంతలక్ష్మి కథకోవర (బి) 7-30 నుండి 8-15 వరకు మద్రాసు (ఎ) వరకు.

మ॥ 12 బాలికల కార్యక్రమము 12 30 మద్రాసు (బి) వరకు 1 గీతమాలిక (బి). 1-30 మద్రాసు (ఎ) వరకు. 1-40 విశ్వసంగీతము (బి). 1-50 తెలుగున వా॥ 2 చిత్రాలా—వీణవిద్వాంసుడు 2-10 హిందీపాఠము 2-30 నుండి 2-45 వరకు మద్రాసు (ఎ) వరకు. 4 జూలు మంగళం ఆర్ జయంతి 4-30 నుండి 5 వరకు మద్రాసు (ఎ) వరకు.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరకు. 6-20 సాయంసంగీతము (బి). 6-30 గ్రామస్థుల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి కరక-కె గురుమూర్తి పాల్గొనువారు-కె లక్ష్మీనారాయణయుడు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థులకార్యక్రమము గీతవళి-బి చెల్లాలు జి. భారతి 7-30 తిరిక ప్రసంగము- వి కామేశ్వరమ్మ 7 45 గీతమంజరి (బి) 8 తమిళవేద జానపదగేయాలు 8-15 మద్రాసు (ఎ) వరకు 9 30 ఎస్. జుబ్రహ్మణ్యస్వామి 10 నుండి 10 30 వరకు విశేషాంశాలు (బి)

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వేదకార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-30 వి. వరకమ్మ 7-50 ప్రేమాంజలి (బి) 8 అంగ్లమున వా॥ 8-15 గాత్రసంగీతము (బి) 8 30 ఆర్కెస్ట్రా వీణవిద్వాంసులు 8 50 నుండి ప్రధాన 9 నుండి 9-15 వరకు ఉర్దూలో వా॥

మ॥ 12-30 గాత్రసంగీతము 12-50 మహారాష్ట్ర మున వా॥ 1 వీణ సాలో 1-30 అంగ్లమున వా॥ 1-40 సర్వాణి (బి) 1-50 నుండి 2 వరకు తెలుగున వా॥

సా॥ 5-30 జానపదం 6-0 అంగ్లమున వా॥ 6-10 పౌనిక ప్రకటనలు 6-20 మనధ్రవ్రతాలు 6 30 గాత్రసంగీతము 6 45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ. 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 ప్రసంగవార్తా సమీక్ష 8-30 జ్ఞాన 8 40 విశ్వవిద్యాలయాల కార్యక్రమము 9 అంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 హిందీ దూరదర్శనము 10 నుండి 10.15 వరకు కాశీతుసంగీతము.

గ్రామాభ్యుదయ కార్యక్రమాలు

రాష్ట్రమంత్రి పరమేశ్వరన్ వివరణ

మదరాసు, జూన్ 19: గ్రామములలో విద్యా, ఆరోగ్య సౌకర్యములు, ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి చేయుట ద్వారానే గాక గ్రామస్థులలో ఆత్మ విశ్వాసం పెంపొందించి గాంధీ మహాత్ముడు ఆశించిన "గ్రామస్వరాజ్యమును" సాధించుట మదరాసు ప్రభుత్వము యొక్క గ్రామాభ్యుదయ కార్యక్రమము యొక్క లక్ష్యమని గ్రామాభ్యుదయ మంత్రి శ్రీ పి. పరమేశ్వరన్ విలేఖరుల సమావేశములో చెల్లడించారు.

ఈ లక్ష్యమును సాధించే నిమిత్తము స్వల్ప కాల స్కీము, దీర్ఘకాల స్కీము వున్నవనియు స్వల్పకాల స్కీము క్రింద గ్రామములలో రస్తాలు, మంచి నీటిసప్లయి, పంచాయతీలనిర్మాణము, ప్రతిగ్రామములో సహకార సంఘముల ఏర్పాటు ప్రజారోగ్య సౌకర్యములు ఒనగూరుస్తూ రనియు వ్యవసాయము, నీటి పారుదల, పశు సంపదలో స్వయంపమృద్ధిని సాధించుట దీర్ఘకాల ప్రణాళిక ఉద్దేశమనీ మంత్రిగారన్నారు.

గ్రామోద్ధరణ కార్యక్రమము 1946 లో 84 ఫీర్కాలలో ప్రారంభించబడి 1950 ఏప్రియల్‌లో జిల్లాకు రెండు ఫీర్కాల చొ॥న మరో 50 ఫీర్కాలకు ఈస్కీము అమలు జరుపబడింది.

ఈస్కీము అమలుకు జిల్లా కలెక్టరుఅధికారం క్రింద డిప్యూటీ తహసీల్దారు హోదాలో రెండు మూడు ఫీర్కాలకు ఒక గ్రామాభ్యుదయ ఉద్యోగి వానిక్రింద 10 వరకు గ్రామ సేవకులు నియమించబడినారని మంత్రిగారు తెలిపారు.

గ్రామములలో రస్తాలు, నీటిసప్లయి సౌకర్యముల అభివృద్ధికిగాను ప్రభుత్వమువారు 34 ఫీర్కాలకు ఫీర్కా 1 కి రు. 50 వేలు, కొత్తగ చేర్చబడిన 50 ఫీర్కాలకు ఒక్కొక్క ఫీర్కాకు రు 25 వేలు మంజూరు చేశారనియు, ఇదేగాక 84 ఫీర్కాలలో అత్యవసర పనులమీద సంవత్సరము వరకు రు 10 వేలు, కొత్తగచేరిన 50 ఫీర్కాలలో 8 వేలు ఖర్చు పెట్టుటకు కలెక్టర్లకు అధికార మివ్వబడిందని శ్రీ పరమేశ్వరన్ తెలిపారు.

లెక్కలను బట్టి 23 జిల్లాలలో ఈస్కీము క్రింద రోడ్లనిర్మాణమునకు 1950 ఆఖరువరకు రు 1066975/- లు ఖర్చు అయిందని ఇందులో రు 5,68,295 లు గ్రామస్థులనుండి డబ్బు రూపములోనో, పనిపాటుల రూపములోనో విరాళము వచ్చిందని మంత్రిగారు చెల్లడించారు. 1951 మార్చి ఆఖరుకు రు 9,74,000 ల విలువగల రోడుపనులు జరుగుచునీ, అందులో రు 43,900 లు విరాళముగ రావచ్చినియు, 1950 డిసెంబరు వరకు తయారైన 636 బావులకు రు 9,87,000 లు ఖర్చు అయినదనీ అందులో రు 2,75,700 లు గ్రామస్థుల నుండి విరాళముగ వచ్చిందనీ శ్రీ పరమేశ్వరన్ చెప్పారు. 1950 ఆఖరు వరకు రు 7,30,000 ల విరాళముతో రు 7,92,000 ల విలువగల అనేక చిల్లర మల్లర పనులు నిర్వహింపబడ్డాయని మంత్రిగారన్నారు.

మొత్తముమీద ఈస్కీము వల్ల గ్రామస్థులలో మానసిక పరివర్తనము గలిగి తిరతిరాలుగ వస్తూవున్న మాంద్యము తొలగిపోవుచున్నదని గ్రామోద్ధరణ మంత్రి అన్నారు.

1950 ఆఖరు వరకు ఈస్కీము క్రింద జరిగిన కొన్ని ముఖ్యపనులను వివరిస్తూ మంత్రిగారిట్లా అన్నారు.

537 బావులనిర్మాణం పూర్తి అయి 319 నిర్మాణములో వున్నవనీ 400 పాతిబావులు మరమ్మతు చేయబడినవన్నారు. 516 మైళ్లి రోడ్లు వేసి 241 మంచినీటి నిర్మించబడినవనియు 205 రోడ్ డామములు, కాల్వ డామములు, కడవా వంతెనలు నిర్మించారాయన. విద్యావిషయంలో ఆధార విద్యకు ప్రాధాన్యమిచ్చి ఈ ఫీర్కాలలో ఆధార విద్యశిక్షణాలయములను ఏర్పాటు చేయుచున్నారనియు, 293 ఎలిమెంటరీ స్కూళ్లు, 426 రాత్రిబళ్లు, 845 కమోజన విద్యాలయములు, 28 ఆధార విద్యాలయములు ప్రారంభించబడి 91 ఎలిమెంటరీ స్కూళ్ళను ఆధార విద్యాలయములుగ మార్చినారనీ 150 స్కూళ్ళకు భవనములు 25 కేంద్ర గ్రంథాలయములు 198 పఠనాలయములు కట్టారని కూడ మంత్రిగారు తెలిపారు.

ఈ నిర్దిష్ట ఫీర్కాలలో 368 వర్తా సమూహాలు పాయిఖానాలు, ఇతర సమూహాలలో 434 పాయిఖానాలు ఏర్పాటు చేయబడినవన్నారు. 2400 గ్రామములలో 420 గ్రామములకుతప్ప 1951 ఏప్రియల్ కల్లా అన్ని గ్రామములలో సహకార సంఘములు ఏర్పడగలవనియు, 84 ఫీర్కాలలో తప్ప తతిమా గ్రామములలో పంచాయతీలు ఏర్పాటు అయినవనికూడ తెలియచేశారు.

ఈ సంవత్సరం చెంగలూరు ఫీర్కాలో ప్రైమరీ సెంటరును ప్రారంభించుటకు ప్రభుత్వమువారు మంజూరు చేసినారనియు, చెంగలూరు ఫీర్కా జిల్లాబోర్డు సభ్యురాలు శ్రీమతి జి. హైమవతీ దేవిగారు రు. 60 వేలు విలువచేసే ఇల్లు ఒక యాకరము స్థలమును దానము చేసినారనియు, ఆదిగాక కేంద్ర మెడికల్ ఆఫీసరు వుండేందుకు నివాసము చూపించెదనని వాగ్దానము చేసియున్నారని మంత్రి పరమేశ్వరన్ చెల్లడించారు.

ఈ ఫీర్కాలలో ఇళ్లుకట్టుకొనుటకు విశేష స్థలములను పంచుటకు 0-4-0ల అర్థకుళ్ళు ఒకొక్కటి ఇచ్చుటయేగాక ఒక్కొక్క ఇంటికి రు. 125/-లు సబ్సిడీ ఇచ్చుటకు ప్రభుత్వమువారు అంగీకరించి యున్నారని తెలిపారు.

ఈ ఫీర్కాలలోని బీదరైతులకు వ్యవసాయ పరికరములను పనంధరకు అమ్మేందుకు వీలుగ ప్రభుత్వమువారు రు. 3 వేలు మంజూరు చేసియున్నారని తెలిపారు. ఇదిగాక సస్యాభివృద్ధి కార్యక్రమముక్రింద పలు రకములుగ సహాయమిస్తూ వున్నారన్నారు.

ప్రతి తాలూకాలో ఏర్పాటు చేయు సమూహ వ్యవసాయక్షేత్రము గ్రామాభ్యుదయ కార్యక్రమమునకు మించిన ఫీర్కాలో వుండాలని ప్రభుత్వమువారు పుత్తర్వు చేసినారని కూడ మంత్రిగారు చెప్పారు.

గ్రామాభివృద్ధి కార్యక్రమము చురుకుగా ఉత్సాహంగా జరుగుటకుగాను ఇతర ప్రాంతాలలో ఈ కార్యక్రమ నిర్వహణకు కష్టశాస్త్ర కార్యక్రమములేని అనధికార సంస్థలకు సహకరించుటకు ప్రభుత్వమువారు నిశ్చయించినారని శ్రీ పరమేశ్వరన్ అన్నారు.

గ్రామాభివృద్ధి, హరిజనాభ్యుదయము, కుటీరపరిశ్రమలు, ఖద్దరు అభివృద్ధి నిమిత్తము రు. 4 కోట్లనిధి ఏర్పాటు చేయబడిందనియు, ఇందులో కోటిరూపాయలు గ్రామ పునరుద్ధరణ కార్యక్రమమునకు ప్రత్యేకించారని మంత్రిగారన్నారు. 1949-50 లో మరో రు॥ లు ఈ మొత్తము చేర్చబడిందన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమము ప్రారంభమైనప్పటినుండి 1950 డిసెంబరు ఆఖరు వరకు మొత్తము రు. 57 19 లక్షలు ఖర్చు అయిందని మంత్రిగారు తెప్పారు.

తూర్పు పంజాబ్‌లో అవాంతర పరిస్థితి

అధ్యక్షునికి గవర్నర్ నివేదన

త్వరలో 356 సెక్షన్ అమలు

న్యూఢిల్లీ, జూన్ 18: మంత్రివర్గ సహాయముతో తాను రాష్ట్ర పరిపాలనమును నిర్వహింప వీలులేకపోయినదని పంజాబు గవర్నరు శ్రీ చందులాల్ త్రివేదీ అధ్యక్షునికి తెలియజేసియున్నాడు. నూతన మంత్రివర్గమును ఏర్పరుప వలసినదని పంజాబు గవర్నరు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌నును, మాజీ ముఖ్య మంత్రి భీమసేనసచ్చారును కోరియుండెను. కాని వారు నిరాకరించిరి. బలము చాలక పోవుటవల్ల ప్రతిపక్షవర్గములు, మంత్రి పక్షవర్గములు మంత్రివర్గము నేర్పరుపజాలవు. ఈకారణముచేత రాష్ట్రములో రాజ్యాంగ ప్రతిష్టంభన ఏర్పడెనని తెలుపుట తప్ప గవర్నరుకు మరి యొక మార్గము లేక పోయెను. కాని గవర్నరు నివేదికపై అధ్యక్షుడు వెంటనే చర్యగైకొనవలి లేదు. పండిత నెహ్రూగారు సలహా యిచ్చిన తరువాతనే అధ్యక్షుడు చర్యగైకొనవలిగును. పండిత నెహ్రూగారు ఖాట్మండులో నుండుటచేత ఈ ప్రతిష్టంభన విషయమై ఆయనకు ఫోనులో తెలిపెదరని అనుకొంటున్నారు. రాజ్యాంగవిధానమునందలి 356 సెక్షను ప్రకారము చర్యగైకొనవలసినదని ప్రధాని అధ్యక్షునికి సలహా యిచ్చే యెడల ఆరాష్ట్రములో రాజ్యాంగ విధానమును తాత్కాలికంగా రద్దుచేసేందుకు పార్లమేమను జారీచేసెదరు.

రాష్ట్రంలో అధ్యక్షుని పరిపాలన

న్యూఢిల్లీ, జూన్ 16: కొన్ని పత్రికలు పొరబాటున ప్రకటించినట్లు పంజాబులో గవర్నరు పరిపాలన యేర్పడెదని, భారత ప్రభుత్వ ప్రతినిధి యొకరు నేడు యు. పి. ఐ. విలేఖరితో చెప్పారు. ఏ రాష్ట్రములో నైనా రాజ్యాంగ విధానం ప్రకారం పరిపాలన జరుగ వీలుకాని యెడల ఆ రాష్ట్రంలో గవర్నరు పరిపాలనగాక అధ్యక్షుని పరిపాలన యేర్పడుతుందని అధ్యక్షుడు పరిపాలన స్వీకరించిన తరువాత ఆరాష్ట్రం కేంద్ర ప్రభుత్వపాలనలోనికి వస్తుందనీ ఆయన అన్నారు. రాష్ట్రీయ గవర్నరు అధ్యక్షుని ఏజంటు గామాత్రి మాంటాడినారు. ఈ అభిప్రాయాన్నే పంజాబు రాజ్యాంగవేత్త ఒకరు బలపరిచారు. రాజ్యాంగ విధానమునందలి 356 మాత్రం ప్రకారం ఏరాష్ట్ర ప్రభుత్వాధికారాలనైనా, ఏ రాష్ట్ర గవర్నరు అధికారాలనైనా అధ్యక్షుడు స్వీకరించవచ్చును. ఆ శాసన సభాధికారాలను పార్లమెంటు చెలాయించాలని ప్రకటించవచ్చును. కాని ఈ అధికారాన్ని గవర్నరుకు మాత్రము అప్పజెప్పవీలులేదు. గవర్నరుకు అప్పజెప్పడం అక్రమము. కోర్టులో చెల్లదు. అని రాజ్యాంగవేత్త చెప్పాడు.

ఈ 25 న పంజాబు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము

జలంధర్, జూన్ 18: పంజాబులో కాంగ్రెస్‌ను బలపరిచే మార్గాలను ఏ. ఐ. సి. సి. వారి ఐక్యతా తీర్మానాన్ని అమలు చేసే మార్గాలను ఆలోచించడానికి పంజాబు రాష్ట్రీయ కాంగ్రెస్ కార్యవర్గసభ అవసర సమావేశం జూన్ 25 వ తేదీన జరుగుతుంది.

పంజాబు కాంగ్రెస్ వాదులకు పం॥ రా॥ సిక్కుల విజ్ఞప్తి

లఖ్నో, జూన్ 18: పంజాబు కాంగ్రెస్ వాదులు తమ విభేదాలను తొలగించుకొని రాష్ట్రంలో త్వరలో ప్రజాపాలన యేర్పడడానికి అవకాశం కలిగించాలని ఉత్తర ప్రదేశ్ సిక్కు జాతీయ పార్టీవారు నేడు కోరారు. పంజాబులో గవర్నరు అధికారం స్వీకరించడం అవసరమని సభవారు అభిప్రాయపడ్డారు. పార్టీ కీచులాటలవల్ల మతి తిర్వినను, అభివృద్ధి నిరోధక శక్తులు పెంపొందు అవకాశముండుటచేత గవర్నరు అధికారాన్ని స్వీకరించుటవసర మన్నారు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 19.

బంగారం-తెండి నేడు మధ్యాహ్నం 1 గంటకు వసూలు 1.8 ఎడ్వర్డుబొమ్మ పేర్చుబాట్సులతో రు 80 8.0 పెట్లా బంగారం రు॥ 117.4.0 నూన బంగారం 115 8 0 కిమతెండి రు॥ 100.8 (నేడు) 208 0.0 తెండి రు॥ 1.8 2.2.0.

వేరుశెనగ। (531 పౌ 1.8 ఎడ్వర్డుస్తా నిర్ధారణ మెషీన్ పేర్చుబాట్సులతో నేడు)

కారమండల్		226 230
కదిరి	రు.	230 235
వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ బిలో 3%		
నామినల్ (500 పౌ)	రు	450, 452
కొబ్బరి నూనె (37½ పౌనుల గల డబ్బా) ఒకటి-		
కోచిన్ (ఎమ్. ఎస్ బ్రాండ్)	రు	40 8 9
కొచిన్	రు.	40-4 9

ఆముదం

500 పౌనుల గల డబ్బా ఒకటి		
"తిరువత్తూర్"	రు.	535.0.0
"వరపాలపేట"	రు.	550. 0-0

సందడార

పాలి ("డబ్లియు")	రు	102-0-2

బొంబాయి వెండి బంగారు మార్కెట్

బొంబాయి, జూన్ 19: నేటి మధ్యాహ్నం 2 గంటకు బొంబాయి వెండి బంగారు మార్కెట్ ధరలు: వెండి (100 తు) రు 205-10-0; బంగారం (తు 1 కి) రు 115-12-0; నూనె రిగ్ 1 కి రు 79-12-0.

రంగారావు తవరకూ కొత్తపార్టీలో చేరలేదు

పాట్నాసభలో పూర్తిగా పాల్గొనక పోవుటకు కారణాల వివరణ

ప్రజాబలాన్ని పొందగలసామాన్యమైన కార్యక్రమం కావాలనినూచన

కలకత్తా, జూన్ 18: కాంగ్రెసు పట్ల ప్రత్యామ్నాయంగా దేశంలోనుండియొక సంస్థ, బాధ్యతగలసంస్థ, అభ్యుదయసంస్థ యేర్పడాలని గాఢంగా వాంఛించే రాజకీయ వర్గాలన్నిటిని ఏకం చేయడం అవసరమని ప్రజాపార్టీ ఆంధ్ర నాయకుడు ఆచార్య రంగా గారు నేడిక్కడ ఉద్ఘాటించారు. కేవలం మంత్రి వర్గాలకు ప్రతికూలంగా వుండడం మాత్రమే చాలదనీ, జన సామాన్యముయొక్క ఆర్థికయిబ్బందులనుతలగించగల సామాన్యమైన విధానాలను, కార్యక్రమాలను అవలంబించటం అత్యవసరమని రంగాగారు చెప్పారు. క్రొత్త పార్టీలోనికి రియితులను, కార్మికులను, శిల్పులను మున్నగు వారిని ఆకర్షించి ఆ సంస్థ అన్నివిధాలా సామాన్య జన సంస్థ చేయవలన్నారు. కాంగ్రెస్ స్థానే దేశంలో మరొకసంస్థ యేర్పడాలని కాంక్షించే వారందరి సహాయము స్వీకరించాలన్నారు. పాట్నా సభకు అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు వచ్చారనీ, ముఖ్యంగా అస్సామ్, ఒరిస్సా, గుజరాత్, బొంబాయిల నుండి ప్రతినిధులు విశేషంగా రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందని ఆచార్యుడన్నారు. ప్రజలయందలి కాంగ్రెసేతర వర్గాల తోడ్పాటును యించాపొందక పోవుటచేత కొన్ని రాష్ట్రాలు విశేషంగా ప్రతినిధులను పంపలేక పోయెనన్నారు. క్రొత్తపార్టీ పేరు మున్నగునవి ప. బెంగాలువందలి జాగుంతిర్ పార్టీకి సమ్మతం కాక పోవడంతో చర్చనీయమని ఆచార్యుడు చెప్పగా రాజకీ ఉభయ పక్షాలవారు కృషి చేస్తారని ఆశించారు. పాట్నా సభ బహిరంగ సమావేశంలో తాము పాల్గొనక పోయినందుకు ఆచార్యుడు కారణాలు వివరిస్తూ క్రొత్త పార్టీలో యెప్పుడు చేరాలో నిర్ణయించుకునే స్వాతంత్ర్యం తాను ఉంచుకొనగోరుచుండెనన్నారు. ఆంధ్రా ప్రజాపార్టీ వారు సమావేశమై తమ కార్యవిధానాన్ని నిర్ణయించుకొనవలసి యున్నదని, అంతవరకు తాను ఎట్టి ఒప్పందము చేయవీలులేదని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు ప్రదర్శించిన సుహృద్భావాన్ని ఆచార్య రంగాగారు కొనియాడుతూ, కాంగ్రెస్ సంస్థకు ప్రత్యామ్నాయంగా మరియొకసంస్థ వుండాలని కోరేవారందరు, ఆశయ భేదములున్నప్పటికీ యిట్టి భావముతనే వ్యవహరిస్తారని ఆశించారు.

ఎన్నికలలో కాంగ్రెస్‌కు అపజయం కలుగుతుందని రూయికర్ ఆశ

నాగపూరు, జూన్ 18: 'ప్రజాపార్టీ స్థాపనము కాంగ్రెసులో విస్పష్టమైన చీలిక యేర్పడినదని సూచిస్తున్నది; కాంగ్రెసును మిత్రభావంతో ప్రతిఘటించే అభ్యుదయ పక్షము మరియొకటి ఉద్భవించినట్లు సూచిస్తున్నది' అని ఫార్వర్డు బ్లాక్ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. రూయికర్ గారు నేడిక్కడ ప్రకటించారు. నూతనపక్ష ఆశయములలోను, కార్యక్రమములలోను కొన్ని లోపాలున్నప్పటికీ వారితోను, సోషలిస్టు పార్టీతోను ఫార్వర్డుబ్లాకు సంతోషంతో కలిసి పనిచేస్తుందని శ్రీ రూయికర్ గారన్నారు. రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోయి అవకాశాలు యిప్పుడు బాగా కనిపిస్తున్నవన్నారు.

కేరళరాష్ట్ర కాంగ్రెస్ సభ్యుల రాజీనామా

కోయిలోన్, జూన్ 18: ఇప్పటికి 15 మంది కేరళరాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యులు రాజీనామాలు రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయానికి పంపినట్లు కార్యదర్శి నేడు ప్రకటించారు. కేరళరాష్ట్ర కాంగ్రెసు సంఘంలో మొత్తం 115 మంది సభ్యులు ఉన్నారు. ఉత్తర మలబారుకు చెందిన ఈ సభ్యుల రాజీనామాలవల్ల సంస్థకు ఏమీ ఇబ్బంది కలగలేదనీ, త్వరలోనే క్రొత్త జిల్లా కమిటీ ఏర్పాటుచేయబడుతుందనీ రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి ప్రకటించారు.

పాకిస్థాన్ రైలు ప్రమాదం

కరాచీ, జూన్ 18: కరాచీకి ఉత్తరంగా 882 మైళ్ల దూరంలో భూట్కి అనేచోట నిన్న సాయంత్రం జరిగిన రైలుప్రమాదంలో మరణించినవారి సంఖ్య 11 అనీ, గాయపడినది 18 మందేనని జాయింట్ రైల్వే అధికారులు నేడు ప్రక

క్షమాపణ, ఒప్పందము

పోపట్‌లాల్ గెల్లాభాయ్ అండ్ కంపెనీ,

ప్రొప్రయిటరు:

శ్రీ ద్వారకదాస్ హరిదాస్ వఖారియా

102-4, చుక్లా వీధి, బొంబాయి

టూటాల్ బ్రాడ్‌హర్స్టులీ కంపెనీ లిమిటెడ్.,

50 అల్సు ఖర్డు వీధి,

మాంచస్టర్, లండన్‌కు

ఇచ్చిన క్షమాపణ, ఒప్పందం

బొంబాయి,
18 జనవరి 1951

అయ్యా,

దిగువ సంతకముచేసిన ద్వారకదాస్ హరిదాస్ వఖారియా అనే నేను, బొంబాయి నం. 102-104 చుక్లా వీధియందు, అల్లిక గుడ్డల (hosiery) మాన్యుఫాక్చరర్లు, డీలర్లు అయిన మెసర్స్ పోపట్‌లాల్ గెల్లాభాయ్ అండ్ కంపెనీకి సోల్ ప్రొప్రయిటరును 1950 జూలై, ఆగస్టు ప్రాంతములో సదరు నా ఫరంవారు

(a) "టూటాల్" మరియు "టూటెల్" ట్రేడ్‌మార్కు కలిగి, ఇందులో జతపరచబడి Ex "A"గా మార్కుచేయబడిన నమూనా లేబులుతో, అట్టపెట్టెలలో ప్యాకింగు చేయబడిన పురుషుల అల్లిక నూలి వస్త్రములు, మీరు తయారు చేయనివి, బొంబాయిలోను, యితర ఇండియన్ మార్కెట్లలోను అమ్మకమునకు చూపి అమ్మియున్నారనియు

(b) ఇందులో జతపరచబడి Ex "B"గా మార్కుచేయబడిన నమూనా ట్రేడ్‌మార్కుగల చేతి రుమాళ్లు "పరామి" పేరుగలవి, సదరు మా ఫరము తయారు చేసి బొంబాయిలోను యితర ఇండియన్ మార్కెట్లలోను విక్రయించియున్నారనియు

Parami HANDKERCHIEFS

యిందు మూలముగా ఒప్పుకొనుచున్నాను సదరు చేతిరుమాళ్లుఒక్కొక్కదానిలో ఒక డజను వంతున అట్టపెట్టెలలో ప్యాకింగు చేయబడినవి వాటిమీద "Pee Gee & Co, Bombay" అను పేరును కొన్నిటికి "Made in England" అను మాటలును, మరికొన్నిటికి "Made in Switzerland" అనుమాటలును ముద్రింపబడినవి ఇది నిజముకాదు

మీ రిజిస్టర్డు ట్రేడ్ మార్కు నంబర్లు 5788 "టూటాల్" మరియు (1) "పిరమిడ్" చేతి రుమాళ్లు అని పిలువబడును మీ చేత తయారుచేయబడు చేతిరుమాళ్లమీద మీరు వాడుచున్న "PYRAMID" అనే మాటయు పిరమిడ్ చిహ్నమును (2) ఇందులో జతపరచబడి "సి"గా మార్కు చేయబడిన నమూనా మాదిరి సదరు మీ "PYRAMID" చేతిరుమాళ్లమీద వాడుచున్న ఒంటె టిక్కెట్టు-వాటిలో మీకు గల హక్కులను నేను అతిక్రమించినందులకు నా విచారమును తెలియపరచగోరుచు, ఈ ఒప్పందమును, క్షమాపణను మీరు అంగీకరింపవలసినదిగా ప్రార్థించుచున్నాను మీరుకోరిన 15 ఇండియన్ వార్తాపత్రికలలో నా ఖర్చుమీద తగు విషయము మీరు యథేచ్ఛగా ప్రకటించుకొనవచ్చును.

బొంబాయిలోని మీ సాలిసిటర్లు మెసర్స్ క్రెయిగీ బ్లంట్ అండ్ కారో వారివద్ద అట్టి ప్రకటనల ఖర్చుక్రింద, అసలు ఖర్చులు దరిమిలా సరిచేసుకొను మరుపై, నేను రు 5,000/-లు డిపాజిట్టు చెసినట్లు రికార్డు చేయుచున్నాను.



మీ విశ్వాసపాత్రుడు,
డి హెచ్ వఖారియా,
ప్రొప్రయిటరు
పోపట్‌లాల్ గెల్లాభాయ్ అండ్ కో
— సాక్షి
సి ఎన్. కనుగా,
అడ్వకేటు.





తెలంగాణాలో కమ్యూనిస్టు ఉద్యమం

హైద్రాబాదు సంస్థాన పరిపాలనలో అవరోధం

హైద్రాబాదు, జూన్ 17 తెలంగాణాలో కమ్యూనిస్టు ఉద్యమకారణంగా పరిపాలనకు కొంతమటుకు అవాంతరంఏర్పడిందనీ, అసలే ఆర్థిక వ్యవస్థల సమీకరణంవల్ల సన్నగిల్లిన సంస్థాన ఆదాయాలపై ఈవుద్యమ ఫలితంగా మరింత ఒత్తిడి ఏర్పడిందనీ హైద్రాబాదు ప్రభుత్వంవారు 1950-51 లో జరిపిన కృషిని గూర్చి నేడు వెలువరించిన ప్రకటనలో పేర్కొన్నారు

సంస్థాన ప్రభుత్వానికి యూనియన్ ప్రభుత్వం 6 నెలల పాటు సాయుధ పోలీసు దళాల పోషణకుగాను రు 40 లక్షలు, కమ్యూనిస్టు పీడిత ప్రాంతాలలో రోడ్డు నిర్మాణాలకుగాను మరొక రు 20 లక్షలు, వెరశి రు 60 లక్షలు మంజూరుచేయ అంగీకరించింది. ఇంతేకాక గవర్నరుపాలిత పార్టు ఏ రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి, హైద్రాబాదుకు సాయుధ పోలీసుల జట్టులను పంపే ఏర్పాట్లుకూడా చేయించింది

కమ్యూనిస్టు ప్రాబల్యంవున్న ప్రాంతాలలో సాలుసరి రు 18 లక్షలు వ్యయ ము య్యే 81 పోలీసు స్టేషన్లు స్థాపించారు. సాలుసరి రు 40 లక్షలు వ్యయానికి సిద్ధపడి సంస్థాన ప్రభుత్వంవారు 2 ఇటాలియన్ల సాయుధ పోలీసులను తర్వీదుచేశారు ఈ విధంగా ఏర్పడగల స్వంతి పోలీసు సిబ్బంది మూలంగా ఇతర రాష్ట్రాలనుండి పోలీసు సహాయాన్ని తెప్పించుకు నే అవసరం తప్పి పోవచ్చును

కమ్యూనిస్టు విరోధక చర్యలకు గాను ఈ విధంగా అదనపు వ్యయానికి సిద్ధపడుతూనే, పోలీసుశాఖ వీరైన ప్రతి సందర్భ ము లోనూ పాదుపుచేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి ఇప్పుడున్న సెక్యూరిటీ చట్టాన్ని మార్చి పబ్లిక్ సెక్యూరిటీ చట్టం ఒకటి ప్రవేశపెట్టున్నారు జిల్లా పోలీసు 'మాన్యవల్' ను మార్చుచేస్తున్నారు.

జైళ్ళ సంస్కరణ

జైళ్ల పరిపాలనా విధానమును సాకల్యంగా పరిశీలించి, డిటెన్యూలు, ముద్దాయిలు, విచారణలో వున్న నేరస్థుల విధిజనపద్ధతులను పరీక్షిస్తున్నారు

దీర్ఘ కాల శిక్షలు అనుభవిస్తున్న వారి విషయాలు ఏడాదికి రెండేసి సార్లు పునర్విమర్శించటానికి గాను ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటుచేశారు

జైళ్లకు సంబంధించిన ఒక చట్టాలను చేసే విషయమై ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు అచట్టాలలో ఒకటి పిల్లలకు చెందినదిగా కూడా వుంటుంది

ఆర్థిక వ్యవస్థల సమీకరణ పర్యవసానంగా భారత ప్రభుత్వం తనవశం చేసుకున్న కొన్ని ఫెడరల్ శాఖల ఆదాయ వ్యయాల వ్యత్యాసాలవల్ల ఏర్పడ్డ తరుగును 10 ఏండ్ల పాటు భర్తీచేయగలమని భారత ప్రభుత్వం అన్నట్లు ఈప్రకటన ద్వారా తెలుస్తున్నది

రైల్వే, పెలిఫోన్‌వంటి ఫెడరల్ శాఖలను, ఆయా శాఖలకు అప్పటికున్న ఆస్తి అప్పులతో సహా భారత ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకొన్నందువల్ల సంస్థానానికి వున్న ఋణంలో కొంతభాగాన్ని తీసుకొన్నట్లయినది. సంస్థానంలో నే విధింపబడుతున్న ఎగుమతి సుంకాలమూలంగా సాలుసరి రు 8 కోట్ల ఆదాయం వచ్చేది ఈపద్ధతి మరి 8 సంవత్సరాలలో రద్దు కానున్నప్పటికీ, అందువల్ల ఆదాయంలో రాగల తరుగును ఇతరత్రా ఆదాయాన్ని చేకూర్చే అవకాశం చూపించి, భర్తీచేయించే అవకాశం వుంది ఇక మిగట భారత ప్రభుత్వంవారి ఆర్థిక సంబంధపరుపు హద్దులనుసరించే హైద్రాబాదు బడ్జెట్టు కూడా తయారు కాగలవు.

హైదరాబాదులో రాజాజీ మజిలీ

హైదరాబాదు, జూన్ 18: కేంద్ర హోంశాఖమంత్రి సి రాజగోపాలాచారిగారు నేడు ఢిల్లీనుండి మద్రాసుకు విమానంలో వెళ్లుతూ, మార్గమధ్యంలో ఇక్కడి బీగంపేట విమానాశ్రయంలో కొద్దిసేపు మజిలీ చేశారు విమానాశ్రయంలో హైదరాబాద్ హోంశాఖామంత్రి ఎం. శేషాద్రి, ప్రధాన కార్యదర్శి ఎల్ జి రాజవాడే, పట్టణ పోలీసు కమిషనరు ఎన్ ఎస్ రెడ్డి, రాజబహదూర్, ఎస్ ఆరావముదం అయ్యంగారుగార్లు తదితర ప్రముఖులు కలుసుకొన్నారు సంస్థాన హోంశాఖమంత్రితోను, తదితర ప్రముఖ వుద్యోగులతోనూ రాజాజీగారు చాలాసేపు ప్రసంగించారు (స్వ వి)

గర్భవతి దుర్మరణం

బద్వేలి, జూన్ 17: ఇదివరకే 6 మైళ్ళలో ఉన్న వంకటశెట్టిపల్లె గ్రామవాసి, దొంతిరెడ్డి ఓబయ్యగారి భార్య (18సం॥ వయస్సు) గర్భవతిగానుండి తే 16-6-51 ది సాయంత్రం 4 గంటలకు బావిలోబడి చనిపోయినట్లు తెలియవచ్చినది. (స్వ. వి)

భారత ఆశ్రమ శంకుస్థాపన

జనరల్ కరియప్పగారి ప్రసంగం

సికింద్రాబాదు, జూన్ 18 "గాంధీజీ పట్ల మనకు భక్తి విశ్వాసాలు ఏమాత్రం వున్నా ఆయన చూపెట్టిన మార్గాలను మనం అనుసరించాలి పదే పదే గాంధీజీ పేరును మాత్రం పెద్దగా వెప్పకొంటూ, ఆయన చూపెట్టిన ఆశయాలను పూర్తిగా విస్మరిస్తూ బతికే వారందరూ మహా పాపులు" అని భారత సైన్యాధిపతి కె ఎం కరియప్పగారు నేటి వుదయం వుద్గిర్‌లో భారత ఆశ్రమానికి శంకుస్థాపనచేసే సందర్భంలో అన్నారు. మాతృదేశ సేవలో ఎవరికీ మతమనేది ఒక అంతరాయం కారాదని, వివిధ కులమత విశ్వాసాలు కలిగిన వారందరూ సైన్యంలో చేరి 'భారత కుటుంబం' అనే ఏకకుటుంబానికి చెందిన వ్యక్తులవలె వ్యవహరించగలరనీ కరియప్పగారు అన్నారు భారతదేశ పురోభివృద్ధికి శాంతి సంరక్షణ సర్వదా అవశ్యకమనీ, అందుచేత దేశంలో శాంతిని సుస్థిరంగా వుంచేందుకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలనీ అన్నారు

కరియప్పగారు నేటి వుదయం పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్‌తో కలిసి విమానంలో బీదరుకువచ్చి అక్కడనుండి ఉద్గిర్ వరకూ మోటారులో ప్రయాణం చేశారు

రాయమారు స్వామిజీ అని పిలువబడుతున్న శిఖరమఠస్వామిజీ - శ్రీ గురులింగ శివాచార్యగారు ఉద్గిరిలో ప్రపంచశాంతిని పెంపొందింప చేయటానికి, ఆధ్యాత్మిక విద్యా ప్రచారం కొనసాగించటానికిగాను 30 ఎకరాల విస్తీర్ణంలో రు 75 వేల వ్యయపరచి 'భారత్ ఆశ్రమం' స్థాపిస్తున్నారు ఈ ఆశ్రమానికి కరియప్పగారు శంకుస్థాపన చేశారు భారత అస్పృశ్యుడు కాకేంద్ర ప్రసాదు, బొంబాయి గవర్నరు, ఆర్ ఆర్ దివాకర్, బి. జి ఖరే ప్రభృతులు పంపిన సందేశాలను 10 వేల మందికిపైగా ప్రేక్షకులు పాల్గొన్న సభలో చదివారు

తెలంగాణాలో కరియప్పగారి పర్యటన రద్దు

తెలంగాణా ప్రాంతాన్ని సందర్శించే కార్యక్రమాన్ని జనరల్ కరియప్పగారు రద్దు కావించుకొన్నారు అందుకు తూరుగా వికారాబాదుకువెళ్లి అక్కడ పైనికోద్యోగుల సమావేశంలో పాల్గొంటారు.

మాజీ మంత్రుల కేసు విచారణ

బొంబాయి బారిస్టరు పీర్‌భాయిగారి వాదన

సికింద్రాబాదు, జూన్ 18 లాయిక్ అలీ మంత్రివర్గంవారు హిందువులను హింసించేందుకుగాను రెవెన్యూ, పోలీసు అధికారులను పంపాలన్న వుత్తరువులను ముద్దాయిలు చూచే అవకాశం కల్పించమని 'మాజీ మంత్రులకేసు'లో ఒక ముద్దాయి పెట్టుకొన్న డివిజన్ దరఖాస్తు సమర్థిస్తూ ఆతనితరపున న్యాయవాది ఎ ఎ. పీర్‌భాయి (బొంబాయి బారిస్టరు) గారు హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచి ఎదుట వాదించారు ప్రాసిక్యూషన్‌వారిని దస్తావేజులు హాజరు పెట్టమన్న న్యాయమూర్తిగారు తిరిగి ఆ వుత్తరువును రద్దుచేస్తూ తదనంతరము మరొక వుత్తరువు జారీ చేశారనీ, ఇట్టిచర్య న్యాయశాస్త్ర రీత్యా సమర్థనం కాదనికూడా పీర్‌భాయిగారు వాదించారు హిందువుల సందర్శనం తరిమివేసి, ముస్లిం రాజ్యం స్థాపించాలనే వుద్దేశంతో ముద్దాయిలు ఏవో కొన్ని ప్రకటనలు వుత్తరువులు జారీచేశారని ఆరోపించినపుడు ఆ వుత్తరువులను ముద్దాయిలకు చూపించి న్యాయ విచారణలో వారికికూడా సమాన అవకాశం కల్పించటం ధర్మమని పీర్‌భాయిగారు అన్నారు నేడు కోర్టు ముగిసే సమయంవరకు పీర్‌భాయిగారి వాదనలు పూర్తి కాలేదు.

వెనుకబడ్డజాతుల విద్యార్థులకు వుచిత వేతనాలు

హైదరాబాదు జూన్ 16 మెట్రిక్యులేషన్‌పై బడ్డ తరగతులలోని వెనుకబడ్డ జాతుల విద్యార్థులకు వుచిత విద్యావేతనాలు యిచ్చేపద్ధతిని కొనసాగింప భారత ప్రభుత్వ విద్యాశాఖవారు నిర్ణయించుకొన్నారు దరఖాస్తుచేయగోరే వారు జులై 31 లోగానే తమ దరఖాస్తులను వెనుకబడ్డజాతుల విద్యార్థి వేతనాల బోర్డు (విద్యాశాఖ మంత్రికార్యాలయం. న్యూఢిల్లీ) వారికి అందజేయాలి

హైదరాబాదు గనులలో బంగారు ఉత్పత్తి

హైదరాబాదు, జూన్ 16 గత ఏప్రిల్ మే మాసాలలో హైదరాబాదులో బంగారు గనుల కంపెనీవారు సరుసగా 1,170 టన్నులు, 1,343 టన్నుల బంగారు ఖనిజాన్ని తీశారు వాటివల్ల ఏప్రిల్‌లో 729 51 ఔన్సులు, మేలో 734 51 ఔన్సుల బంగారం తయారుచేశారు.

మేడక్ జిల్లా కుటీర పారిశ్రామికుల సమావేశం

హైదరాబాదు, జూన్ 16 ఈ 21 వ వి బి రాజుగారు ప్రారంభింపనున్న మేడక్ జిల్లా కుటీర పారిశ్రామికుల సమావేశంలో కుటీర పారిశ్రామిక వస్తువుల ప్రదర్శనం ఏర్పాటు అవుతున్నది

'అవకాశ మివ్వండి, మా వారి బుద్ధి మార్చిస్తాను'

ప్రభుత్వానికి కమ్యూనిస్టునాయకుడు ముద్దుం మోహియుద్దీన్ సూచన

హైదరాబాదు, జూన్ 17 తనకు గనక అవకాశ మిస్తే సాయుధ పోరాటం మానండనీ, అందువల్ల చాలా ఫలిత ముంటుందనీ యిప్పటికింకా బయట ఉన్న కమ్యూనిస్టు నాయకులకు బోధించి, వారిబుద్ధి మార్చించడానికి నాపలుకుబడి వంతా వినియోగిస్తానని కమ్యూనిస్టు అగ్రనాయకుల్లో ఒకడైన ముద్దుం మోహియుద్దీన్ ప్రభుత్వానికి హామీయిచ్చినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది మోహియుద్దీన్ ప్రస్తుతం ప్రిసెంటివ్ డిటెన్షన్ చట్టప్రకారం డిటెన్షనులో పెట్టబడియున్నాడు.

ఫ్రాన్సులో ఎన్నిక ఫలితములు

ప్యారిస్, జూన్ 19 కొత్త ఫ్రెంచి అసెంబ్లీలో 627 సభ్యత్వ స్థానములకు ఎన్నికలు జరిగినవి. 599 స్థానాల తాలూకు వోట్లు లెక్కింప బడినవి వాటి పర్యవసానము యీ క్రింది రీతిగా ఉంది

(1) కమ్యూనిస్టులకు 100 స్థానములు వచ్చినవి

(2) డిగాల్ పక్షమువారికి 111 స్థానాలు లభించినవి.

(3) సమష్టి కూటంగా ఏకీభవించిన మిగిలిన వర్గముల వారికి అనగా (ఎ) సోషలిస్టులకు 100 స్థానాలు (బి) యం ఆర్. పి వర్గము 78 స్థానములు (సి) రాడికల్సు సన్నిహిత రాడికల్సుకు 86 (డి) మితవాదులకు కన్సర్వేటివులకు 103

(4) ఇతర వివిధ చిల్లర పక్షాలవారికి 21

కమ్యూనిస్టులకు ఇదివరలో ఉన్న స్థానములలో సగము వంతికంటె ఎక్కువ స్థానాలు రాలేదు. ఫ్రాన్సులోని కమ్యూనిస్టుపార్టి నాయకుడు మారిస్ టొరెజ్ తిరిగి ఎన్నికలో బడినాడు. అతడింకా మాస్కోనుంచి ఫ్రాన్సు కు తిరిగి రాలేదు డిగాల్ పక్షమువారికి వచ్చినన్ని స్థానములు ఏ ఒక్క పార్టీకి రాలేదు డిగాల్ మాత్రము ఎన్నికలకు నిలువబడలేదు.

ప్యారిసువగరంలోని రెండు స్థానాల ఫలితాలు ఇంకా రావాలి

ఆక్సెస్‌లోని ఒక స్థానానికి లాయిర్ వారీలోనికి ఒక స్థానానికి ఫలితం ఇంకా తెలియాలి ఫ్రెంచిఆఫ్రికా, ఫ్రెంచిన్యూగినీ, ఓషనియాప్రాంతాల ఎన్నిక ఫలితాలు తెలియాలి

సమష్టి కూటంవారికి 367 స్థానాలు వచ్చినవి. హెన్రీ క్విలీగారు యీ సమష్టి కూటానికి నాయకత్వంవహించి ఇదివరకు ప్రధాన మంత్రిగా నుండిరి కనుక వీరే తిరిగి ప్రధాన మంత్రిగా ఉండి కొత్త మంత్రివర్గమును ఏర్పాటుచేస్తారు. ఈ ప్రధాన మంత్రికి 64 సం॥ వయస్సు ఉంది.

జాద్ పెర్ల నూనెమిల్లు తగాదా

హైదరాబాదు, జూన్ 17 జాద్ పెర్ల లోని శ్రీ స్వదేశీ నూనెమిల్లు యజమానులకు పనివారికి ఏర్పడిన వివాదాలను ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు విన్నవించ నైజాం ప్రభువువా రంగీకరించారు.

బీదరులో నీటిపన్ను

హైదరాబాదు, జూన్ 17 బీదరు మునిసిపల్ హద్దులలో యింటిఅద్దె విలువ మొత్తంలో రూపాయికి అణాచొప్పున నీటిపన్ను విధింపుకు నైజాం ప్రభువువారు ఆమోదించారు పన్ను విధింపు గజెటు ప్రకటన తదనంతరం ఒక మాసానికి అమలులోనికి రాగలదు

రంజాన్‌పండుగ దానాలకు వస్త్రాల సరఫరా

హైద్రాబాదు, జూన్ 18 రంజాన్ పండుగ సందర్భంలో దానధర్మాదులకు గాను కావలసిన రకాల గుడ్డను హైద్రాబాదు, సికింద్రాబాదులలో ప్రత్యేక డిపోల ద్వారా సరఫరా చేస్తారు ముందుగా టెక్‌స్టయిల్ కమిషనరుగారికిరంజాన్ 20 వ రోజులోగా దరఖాస్తు చేసి వారి అనుమతి పత్రాలపై యీ వస్త్రాలు పొందవచ్చును

రేషన్ దినుసుల కొనుగోలు

హైదరాబాదు, జూన్ 16 రేషన్‌కార్డులున్నవారు వారం వారం రేషన్లను రెండు ధఫాలుగా కొనుక్కోవటమేకాక, రేషన్‌లోయిచ్చే ప్రతిదినుసునూ రెండేసిసార్లుగా కొనుక్కోవటానికి ప్రభుత్వంఅనుమతించింది అన్ని దినుసులూ ఒకేసారి కొనుక్కోలేని తక్కువ ఆదాయాలవారికి యిందువల్ల కొంత సౌలభ్యం ఏర్పడగలదు

ఉస్మానియా విశ్వవిద్యాలయం గుర్తించని ఇతర విశ్వవిద్యాలయాలు

హైదరాబాద్, జూన్ 18 మెడికల్ కాలేజివారు వెలువరించిన ఒక ప్రకటనలో ఉస్మానియా విశ్వవిద్యాలయం గుర్తించని ఇతర విశ్వవిద్యాలయాల జాబితాలో ఆంధ్ర, మద్రాసు, మైసూరు, తిరువాన్కూరు విశ్వవిద్యాలయాల పేర్లు వున్నాయి ఇది సరికాదని ప్రచారశాఖ డైరెక్టరుగారు చేసిన ప్రకటనలో తెలుపబడింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాదు, జూన్ 17 ఉస్మానియా విశ్వ విద్యాలయంవారు ఇంటరు, బి. ఏ, బి. ఎస్ సి, బి కాం వ్రాత పరీక్షలను సెప్టెంబరు 17 ఆరంభిస్తారు ఎం ఎ., ఎం ఎస్‌సి, ఎల్ ఎల్. బి, ఎల్. ఎల్ ఎం పరీక్షలు అక్టోబరు 1వ, బి ఇ, బి, ఎస్‌సి (ఎగ్రి), బి. వి ఎస్‌సి, బి ఇడి, ఎం ఇడి., జర్మన్ ఫ్రెంచి డిప్లొమా వ్రాత పరీక్షలు అక్టోబరు 8వ ప్రారంభిస్తారు దరఖాస్తులు జులై 28 లోగా పంపాలి. అదనపు రుసుం చెల్లిస్తే ఆగస్టు 4 లోగాకూడా దరఖాస్తులు స్వీకరిస్తారు.

హిందీ ప్రచారక పరీక్ష

హైదరాబాదు ప్రభుత్వ పరిగణన

హైదరాబాద్, జూన్ 17 హైద్రాబాదు హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ పేయారి ఆంజనేయశర్మగారు యీ తెలుపుతున్నారు

దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి ప్రచారక్ పరీక్షను హైద్రాబాదు ప్రభుత్వమువారు అంగీకరించారు ప్రచారక్ పరీక్షలోనూ, యస్ యస్ యల్ సి లోనూ ఉత్తీర్ణులైనవారికి జీతం రు. 95-155 కగవుభర్తీయం రు 85-0-0లు. ప్రచారక్ పరీక్షలోనూ మూడవ ఫారంలోనూ ఉత్తీర్ణులైనవారికి జీతం రు 65-95-115, కరువుభర్తీయం రు 85-0-0లు హైస్కూళ్లలో ఉపాధ్యాయులుగా చేరదలచినవారు డివిజనల్ ఇన్‌స్పెక్టర్లకు దరఖాస్తులు పంపుకోవలెను తమ దరఖాస్తు కాపీని హైద్రాబాద్ హిందీ ప్రచారసంఘం, 12 మహాభోపాల్ మంజిల్ జాంబాగ్, హైద్రాబాద్ చిరునామాకుగూడా పంపవలెను."



విజయ కమర్షియల్ బ్యాంక్ లి.
హెడ్ ఆఫీసు — విజయవాడ
బ్రాంచీలు.— విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) నూజివీడు, మంగళగిరి ఏలూరు, కొవ్వూరు, తణుకు, తెనాలి.
సీజనుడిపాజిట్లు
8 మాసములనుంచి 9 మాసములవరకు సీజనుడిపాజిట్లు రు 100/-లు లగాయతు అంగీకరింపబడును. సంవత్సరమునకు రు 100 కి రు 4-0-0 చొ॥ వడ్డీ యివ్వబడును. సదరు డిపాజిట్లు ది 31-10-1951 తారీఖు దాటకుండా వుండవలెను.
రు 10,000/-లకు అంతకు పై మొత్తములకు ప్రత్యేకవడ్డీ రేట్లు యివ్వబడును.
మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్.

చెమట పొక్కులను
బి సి పి డబ్లియు
పెరల్ పౌడరుతో
రాకుండ కాపాడుకొనవచ్చును. లేదా పోగొట్టుకొనవచ్చును.
మిక్కిలి ప్రశస్తమైన టాయిలెట్ మరియు డస్టింగ్ పౌడరు
నాజూకైన సౌరభ సువాసనకలదు
విసనివారకమైనది

BENGAL CHEMICAL,
CALCUTTA : : BOMBAY : . KANPUR.
మద్రాసు ఏజంట్లు. ఎన్. దేశాయ్ గౌండర్ అండ్ కో., 41, బందరు వీధి

వివేకవంతులైనవారు
ఒరిజనల్ మార్కు పరిచూసు కొన్న తర్వాత కొనెదరు.
EAGLE BRAND
ఎల్లప్పుడు ఈగిల్ బ్రాండ్ గుండీలనే కొనండి అవి పొమ్మకు పూర్తిగా ప్రతిఫలమిచ్చును అన్ని స్టోర్ల లోను, దీర్ఘకాలపరిపక్వత దొరకును బోగుదరలకు వ్రాయండి
CHITALIA BROTHERS
13-14/111 లాలామార్కెట్ కేవరాత్ మొదలి వీధి, మద్రాసు-3
Bhagatwadi Bhuleshwar Bombay 2

అమృత ప్రాస
సవాసేహములు. మేహపొడలు జిల పీడ కీళ్ల నొప్పులు, నడుమునొప్పులు, కాళ్లచేతులు మంటలు, తిమ్మిరెలు మొదలగునవి హరించి, రక్తమును శుద్ధి పరచి, వృద్ధినొందించును 20 తు డబ్బా రు 3/8/
వైద్య దూబగుంటనుబ్రహ్మాణ్యం ఇండియన్ మెడిసన్ హౌస్ బకింగ్‌హాంపేట విజయవాడ. 2.
అమ్మకానికి సర్వత్ర

అమ్మకము
ఇంగ్లీషు తయారీ, శానిటరీ సామానులు అనగా వాష్ బేసినులు, క్లోజెట్లు, లేబరేటరీ సింకులు, తెలుపులోను రంగులలోను గ్లేజ్డ్ వాల్ టైల్సు అమ్మబడును. వివరములకు. పో బా. 1849, మద్రాసు.

కుష్ఠు * బొల్లి
పగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీ చికిత్స క్యాటలాగుకు చిరునామా బి వి రెడ్డిఅండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika-Press No. 7, Thambu Chetty St, Madras.